4 పేజీలు 7 నయా పైసలు ANDHRA JANATHA HYDERABAD REGD. NO. H. 634

ఆంధ్రజనత

హైద్రాబాద్, మంగళవారం 1-12-1959 సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం సంపుటి 5 సంచిక 157

అంధకారంలో ఉన్న హోంశాఖ

న్యూఢిల్లీ, నవంబర్ 30

కేంద్ర వేతనాల కమిషన్ సిఫార్సులు ముందుగా పత్రికలవారికి ఎలా వెల్లడైనాయని రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జె. ఎస్. బిష్ట్ నేడు రెవెన్యూ పౌర వ్యయ శాఖల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిని ప్రశ్నించారు.

సమాధానమిస్తూ శ్రీ గోపాలరెడ్డి ఇది దర్యాప్తు చేయవలసిన విషయమని, దీనిపై హోంశాఖవారేమైనా "వెల్తురు" వేయగలరేమోనని ఆశ్చర్యపడ్డారు.

సభాధ్యక్షులు డాక్టర్ రాధాకృష్ణన్: వెల్తురు వేయటమా? ఈ వ్యవహారానికి సంబంధించినంతవరకు వారే పూర్తి అంధకారంలో ఉన్నారు. (నవ్వులు).

పేరేబే లాడ్జ్

నూతనముగా తెరవబడినది

శాఖాహార భోజన, వసతి, ఫలహారశాల

(అశోక్ డ్రెస్ సమీపమున) సుల్తాన్ బజార్, హైద్రాబాద్.

ప్రసిద్ధమైన దక్షిణ భారత వంటకములు, ఆధునిక ఏర్పాట్లతో కూడిన వసతి సౌకర్యము, రుచికర భోజనము, వినయముతో కూడిన సేవ మీకెప్పుడూ లభించును. మరియు అన్ని బ్యాంకులకు, పెద్ద పెద్ద వ్యాపార సంస్థలకు, వివిధ గవర్నమెంటు కార్యాలయాలకు అందుబాటులో గలదు.

[Siraj] స్త్రీలకు ప్రత్యేక ఏర్పాట్లు.

కేంద్ర ఉద్యోగుల కనీస వేతనం హెచ్చింపు

కమిషన్ సిఫార్సులకు ప్రభుత్వ ఆమోదం

కరువు భత్యాన్ని జీతంలో కలిపివేయటానికి నిర్ణయం

రిటైర్‌మెంటు వయస్సు యథాతథం: సెలవులు తగ్గింపు

న్యూఢిల్లీ, నవంబర్ 30

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన భత్యాలను కొంత పెంచటం, ఉద్యోగ విరమణ వయస్సు 55 సంవత్సరాలను యథాతథంగా ఉంచటం, పని రోజులను పెంచటం అనేవి కేంద్ర వేతన కమిషన్ నివేదికపై ప్రభుత్వం గైకొన్న ముఖ్యమైన నిర్ణయాలు.

గత నవంబర్ ఒకటవ తేదీనుంచి అమలులోకి వచ్చినట్టు పరిగణింపబడే ఈ హెచ్చింపుల వల్ల కేంద్ర ప్రభుత్వానికి అదనంగా యేటా 16 కోట్ల రూపాయలు ఖర్చవుతాయి. పింఛన్‌లో హెచ్చింపులను కూడా లెక్కలోకి తీసుకొన్నట్టయితే మొత్తం అదనపు వ్యయం యేటా 18 కోట్ల మేరకు ఉంటుంది.

కరువుభత్యంతో సహా కలుపుకొని ఒక కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి వేతనం 75 రూపాయలనుంచి 80 రూపాయలకు హెచ్చించటం జరిగింది. ప్రస్తుత కరువు భత్యాన్ని బేసిక్ వేతనంలో కలిపివేస్తారు.

అయితే నెలకు 300 రూపాయలకు మించి వేతనం తెచ్చుకొనేవారికి లభించే మొత్తం అంతా వేతనం రూపంలోనే వుంటుంది. వారికి ప్రత్యేక కరువుభత్యం ఉండదు.

ఇతరులకు లభించే కరువు భత్యం రేట్లు ఈ విధంగా ఉన్నాయి: నెలకు 150 రూపాయలకు తక్కువ వేతనం పొందేవారికి 10 రూపాయలు, 150 నుంచి 300 రూపాయల మధ్య వారికి 20 రూపాయలు. 300 కు పైన 320 రూపాయలకు తక్కువ వేతనం కలవారికి అంతా కలిసి 320 రూపాయలకు తక్కువ రాకుండా సర్దటం జరుగుతుంది.

"ఎ" ప్రాంతాలుగా వర్గీకరించబడిన బొంబాయి, కలకత్తా పట్టణాలలో నివసించే వారి ఇంటి అద్దె భత్యం హెచ్చించబడింది.

వేతనాల సంఘం నివేదికపై ప్రభుత్వ నిర్ణయాలను ప్రకటిస్తూ లోక్ సభలో ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, రాజ్యసభలో రెవెన్యూ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రకటనలు చేశారు. జస్టిస్ జగన్నాథ దాస్ నాయకత్వంలో పనిచేసిన వేతనాల కమిషన్ నివేదిక (640 పేజీలు) సారాంశాన్ని ఉభయ సభలకు సమర్పించటం జరిగింది. ఈ కమిషన్ రెండేళ్ల పాటు సమావేశాలు జరిపి కేంద్ర ప్రభుత్వం క్రింద పనిచేసే సుమారు 18,000 మంది ఉద్యోగుల వేతనాలను పరిశీలించినది.

ఉద్యోగ విరమణ వయస్సు విషయంలో మాత్రం ప్రస్తుతానికి ఎలాంటి మార్పులు చేయరాదని ప్రభుత్వం నిర్ణయించినది. ప్రస్తుతం పదవీ విరమణ వయస్సు 55 ఉన్నది. దీనిని 58 సంవత్సరాలకు పెంచాలని కమిషన్ సూచించినది. అయితే ప్రస్తుతం ఉన్న వయస్సును యథాతథంగా ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించటానికి ఒక కారణం 55 యేళ్ళకు ఉద్యోగం విరమించే వారు మరో మూడేళ్ళు అధికంగా ఉద్యోగంలో ఉన్నట్టయితే మరికొంత కాలం పాటు విద్యావంతులైన యువతీ యువకులకు ఉద్యోగాలు లభించని పరిస్థితి ఏర్పడుతుంది. రెండవది అసమర్థులైన వ్యక్తులు కూడా మరో మూడేళ్ళ పాటు పదవిలో కొనసాగుతారు.

పదవీ కాలాన్ని పొడిగించే విషయంలో ప్రస్తుతం అమలులో ఉన్న ఉత్తర్వులనే ఇక ముందు కూడా అనుసరించాలని ప్రభుత్వ ఉద్దేశమని ప్రకటన తెల్పి

(మిగతా 4 వ పేజీలో)

సభలో చర్చ జరపాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 30

వేతనాల కమిషన్ నివేదిక, ప్రభుత్వం గైకొన్న నిర్ణయాలపై పార్లమెంటు చర్చ జరపాలని నేడు ఉభయ సభలలో సభ్యులు కోరారు.

లోక్ సభలో శ్రీ ఎస్. ఎం బెనర్జీ (స్వ), రాజ్యసభలో శ్రీ ముల్కా గోవిందరెడ్డి (సోష) ఇందుకుగాను కొంత సమయం ఇవ్వాలని సభాధ్యక్షులను కోరారు. ఉభయసభల అధ్యక్షులు కూడా తీర్మానాలు ప్రతిపాదించవలసినదిగా సభ్యులను ఆదేశించారు.

గురజాడ వర్ధంతిసభలో గలభా

("ఆంధ్రజనత" విలేఖరి)

హైద్రాబాద్, నవంబర్ 30

మహాకవి గురజాడ వర్ధంతి ఉత్సవాల సందర్భంగా బర్కత్‌పూరాలోని ఆంధ్ర యువతీ మండలి హాలులో ఏర్పరచిన సభలో నేడు గలభా జరిగిన ఫలితంగా కార్యక్రమం రద్దు చేయవలసి వచ్చినది.

సభకు ఊహించనంత జనం వచ్చారు. హాలులో పట్టే సంఖ్య కన్న కనీసం రెండింతల జనం వచ్చి ఉంటారు. బయట ఉన్న వారు హాలులోకి ప్రవేశించటానికి ప్రయత్నించటంతో గలభా ప్రారంభమైంది. ఈ తోపుడులో పడి ఒక పిల్లవాడు మూర్ఛపోయాడు. హాలులోఉన్న స్త్రీలు,పిల్లలు గాభరాపడిపోయారు. వారిని ముందు భాగంలో ఉన్న తలుపులు తెరచి బయటకు పంపించవలసి వచ్చినది.

కార్యక్రమం ప్రారంభం అయి కొన్ని నిమిషాలైనా గడవక ముందే అల్లరి ప్రారంభమైంది. సమావేశ కర్త శ్రీ కాటి ధర్మారావు, ఉపన్యాసకులు శ్రీ ఆరుద్ర, దేవులపల్లి జనాన్ని శాంతపరచటానికి ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీనికి తోడు మైకులు కూడా చెడిపోయాయి. ఒక వంక కొంత మంది అరవటం, చప్పట్లు కొట్టటం ప్రారంభించారు గత్యంతరం లేక సమావేశకర్తలు కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు ప్రకటించారు.

కాని అప్పటికీ ప్రేక్షకులు వెళ్లిపోలేదు. సుమారు గంటసేపటి వరకు హాలులో అలానే గోలచేస్తూ సభా కార్యక్రమం జరిగి తీరాలని పట్టుదల వహించారు. చివరకు పోలీసుల సహాయం కోరవలసి వచ్చింది. పోలీసులు ఎంతో మెలకువతో ప్రవర్తించి జనం ప్రశాంతంగా చెదరిపోయేటట్టు చేసారు.

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ బాపినీడు ఎన్నిక

ఏలూరు, నవంబర్ 30

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు అధ్యక్షుడుగా అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ అల్లూరి బాపినీడు ఎన్నికైనారు.

ఉపాధ్యక్షుడు శ్రీ గోకరాజు రంగరాజు (కాంగ్రెస్) ఎన్నికైనారు.

కర్నూలు

కర్నూలు జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా శాసన సభ్యులు శ్రీ కె. విజయ భాస్కర రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్ష, ఉపాధ్యక్షులిరువురూ కాంగ్రెస్ అభ్యర్థులే.

దక్షిణాది రాష్ట్రాల ప్రణాళికా సమస్యలు

మద్రాసులో ఆర్థిక మంత్రుల చర్చలు

మద్రాసు, నవంబర్ 29

తృతీయ ప్రణాళికా కాలంలో మద్రాసు, ఆంధ్ర, మైసూర్ రాష్ట్రాలకు సంబంధించిన ఆర్థిక సమస్యలను గురించి ఆ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు చర్చలు జరిపారు.

దక్షిణాది రాష్ట్రాల మండల ప్రాతిపదికపై ప్రణాళికా కార్యక్రమాలను సమన్వయం చేసే విషయాన్ని, ఆర్థిక వనరులను గురించి కూడా చర్చలు జరిగాయి.

ద్వితీయ ప్రణాళిక ఆఖరు సంవత్సరంలోనిర్వహించవలసినకార్యక్రమాలు కూడా చర్చించబడ్డాయి. ఈసమావేశం మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇంట్లో జరిగింది. ద్వితీయ ప్రణాళిక ఆఖరు సంవత్సరం కార్యక్రమాలకు తృతీయ ప్రణాళిక మొదటి సంవత్సరం కార్యక్రమాలు సంబంధించి ఉంటాయి కనుక ఆ కార్యక్రమాలను గురించి కూడా చర్చించ[illegible]యని శ్రీ సుబ్రహ్మణ్యం విలేఖరులతో అన్నారు.

కేంద్ర వేతన నిర్ణయ మండలి నివేదికను ఈ సమావేశంలో చర్చించలేదనీ, అయినప్పటికీ ఈ విషయంలో రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం సంప్రదిస్తుందని తాను ఆశిస్తున్నానని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

న్యూయార్క్ పత్తి

న్యూయార్క్, నవంబర్ 30

నేటి ప్రారంభ ధర	33.14
నిన్నటి ముగింపు ధర	

రాష్ట్ర ఎన్.జి.ఓ. ల సంఘం సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోటానికి అనుమతి

న్యూఢిల్లీ, నవంబర్ 30

ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.ఓ. ల సంఘం గుర్తింపును ఉపసంహరించుకొంటూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు చెల్లనేరదని సంఘం పెట్టుకొన్న రిట్ పిటిషన్‌లపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకోటానికి, సుప్రీం కోర్టు రాజ్యాంగ సంబంధ వ్యవహారాల బెంచి నేడు సంఘానికి ప్రత్యేక అనుమతిని ఇచ్చినది.

సంఘం తరఫున ఒక ప్రకటన పత్రికలలో ప్రకటించబడటాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం సంఘం గుర్తింపును ఉపసంహరించుకొంటూ ఒక ఉత్తర్వు జారీ చేసినది ఆ ఉత్తర్వు చెల్లనేరదంటూ సంఘం రిట్ పిటిషన్ దాఖలు చేసుకోగా హైకోర్టు పిటిషన్‌ను కొట్టివేసినది. దానిపై సంఘం సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోటానికి ప్రత్యేక అనుమతి కోరినది.

ఈ సంఘంలో 64000 మంది సభ్యులు ఉన్నారు.

బొంబాయి అసెంబ్లీ నుంచి ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

బొంబాయి, నవంబర్ 30

ప్రజాస్వామిక నీతి, న్యాయాలకు విరుద్ధంగా, బొంబాయి రాష్ట్ర విభజనకు సంబంధించిన విషయాలు గురించి పక్షపాతీయంగా నడుస్తున్న ప్రభుత్వ కార్య విధానాలకు నిరసనగా సంయుక్త మహారాష్ట్ర సమితి వారు అసెంబ్లీ నుండి వాకౌట్ చేశారు. ప్రశ్నోత్తరాల అనంతరం, విభజన సమస్యల విషయమై ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి.డి దేశ్‌పాండే ప్రకటన చేసిన అనంతరం యీ వాకౌట్ జరిగినది. వాకౌట్‌లో మహా గుజరాత్ జనతా పరిషత్తు వారు పాల్గొనలేదు.

ఇదేవిధంగా కౌన్సిల్ సమావేశంలో మహారాష్ట్ర సమితి పక్షాన స్వతంత్ర సభ్యుడు శ్రీ వి.డి. సాధే ప్రకటన చేయడానికి చెయిర్మన్ అనుమతి నిరాకరించారు. దానిపై ఎలాంటి ప్రకటన చేయకుండానే, కౌన్సిల్‌లోని సమితి సభ్యులంతా కూడా వాకౌట్ చేశారు.

గ్రామాలలో స్థానిక పన్ను హెచ్చింపు

రాష్ట్ర ప్రభుత్వ యోచన

హైద్రాబాద్, నవంబర్ 30

గ్రామ పంచాయతీల ఆదాయాన్ని అభివృద్ధి చేయటానికి గాను భూమి శిస్తును బట్టి విధించే స్థానిక పన్నును 50 నయాపైసల వరకు పెంచాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం యోచిస్తున్నది.

మంత్రివర్గ ప్రతినిధి ఒకరు నేడీ విషయాన్ని విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో భూమి శిస్తును బట్టి విధించే పన్ను ఒకే రకంగా లేదు. ఆంధ్రలో రూపాయికి ఐదణాల వంతున, తెలంగాణాలో మూడణాల వంతున వసూలు చేస్తున్నారు.

ప్రజాస్వామ్య పరిపాలనా వికేంద్రీకరణ పథకం ప్రకారం పంచాయతీలు, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులకు అభివృద్ధి కార్యక్రమాల బాధ్యతను అప్పగిస్తున్న కారణంగా వాటి ఆదాయాన్ని పెంచ వలసిన అవసరం ఏర్పడినది. స్థానిక పన్నుగా వసూలు చేసే ప్రతి 50 నయాపైసలలో 12నయాపైసలను, భూమి శిస్తులు రూపంలో వసూలు చేసే మొత్తం నుంచి జనాభాలో తలకు 50 నయాపైసల వంతున పంచాయతీకి ఇవ్వాలని, స్థానిక పన్నును 50 నయాపైసలకు పెంచడం వల్ల అదనంగా 3 కోట్ల రూపాయల ఆదాయం రాగలదని అంచనా వేసారు.

వచ్చే శాసనసభ సమావేశాలలో పంచాయతీల బిల్లును ప్రతిపాదిస్తారు. ఆ పంచాయతీలు తమ ఆదాయాన్ని అభివృద్ధి చేసుకొనటానికిగాను, ఆక్ట్రాయి వంటి పన్నులు విధించే అధికారం లభించేటట్టు బిల్లులో నిర్దేశించారు.

పంచాయతీ సమితులు అమలు జరపదలచిన స్థానిక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించే బాధ్యత సాధ్యమైనంత ఎక్కువ భాగం, పంచాయతీలకు అప్పగించాలని కూడా ప్రభుత్వం నిశ్చయించినది.

శ్రీ హెచ్. డి. రాజా మృతి

మద్రాసు, నవంబర్ 30

రాజ్యసభ సభ్యుడు శ్రీ హెచ్. డి. రాజా నేటి ఉదయం ఇక్కడ మరణించారు. కొద్ది రోజుల నుంచి ఆయన అస్వస్థులుగా ఉన్నారు. శ్రీ రాజా వయస్సు 54.

బొంబాయిలో అగ్ని ప్రమాదం

బొంబాయి, నవంబర్ 30

బొంబాయికి పది మైళ్ళ దూరంలో ఉన్న కుర్లాలోని ఒక ప్రముఖ మోటారు సామాగ్రి, రంగుల గిడ్డంగిలో నేడు ఒక ఘోరమైన అగ్ని ప్రమాదం సంభవించింది. ఏడు పైరు ఇంజన్లు మంటలు చల్లార్చడంలో కృషి చేశాయి. సుమారు లక్షరూపాయల సిరుకు మంటలకు ధ్వంసమైవుంటుంది. మంటలార్పిన తర్వాత మసిరాసులు ఏరివేస్తుండగా పన్నెండు మంది పనివారికి స్వల్పంగా చేతులు కాలటం లాంటి గాయాలు ఏర్పడ్డాయి.

సిర్పూర్‌లో మళ్లీ ఘర్షణ

ఆర్గురు కార్మికులకు గాయాలు

హైద్రాబాద్, నవంబర్ 30

సిర్పూర్‌లో ఈ రోజున రెండు వర్గాలకు చెందిన కార్మికుల మధ్య ఘర్షణ జరిగినందున మళ్లీ పరిస్థితి ఉద్రిక్తంగా మారినది. కొందరు కార్మికులు సంఘానికి చెందిన కార్మికులపైబడి కొట్టారని తత్ఫలితంగా సంఘానికి చెందిన ఆర్గురు కార్మికులు గాయపడ్డారని ఐ. ఎన్. టి. యు. సి వారు చెబుతున్నారు. కాగా మేనేజిమెంటు వారేమో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగిందని, ఈ ఘర్షణలో సంఘానికి చెందినవారు నల్గురు, ఇతరులు ఇద్దరు గాయపడ్డారని చెబుతున్నారు.

పోలీసులు సమయానికి జోక్యం కలుగజేసుకొని పరిస్థితి మరింత తీవ్ర స్వరూపం దాల్చేదని, సుమారు 500 మంది కార్మికులు ప్రోగయ్యారని తెలుస్తున్నది. ఇప్పుడు పట్టణంలోని కీలక ప్రాంతాలలో పోలీసు కాపలా ఏర్పాటు చేయబడింది. ఫ్యాక్టరీలో పని నిరాటంకంగా సాగుతున్నది.

— మా. వి.

లండన్, నవంబర్ 29

లండన్ విద్యుచ్ఛక్తి సంస్థలలో శరీర కష్టం చేసే కార్మికులు నేడు "ఒక రోజు సమ్మె" చేసారు.

ప్రేలుడు వస్తువుల గిడ్డంగిలో ఘోరమైన అగ్ని ప్రమాదం

30 మంది మరణం, 200 మందికి గాయాలు: అసన్సోల్ వద్ద దుర్ఘటన

అసన్సోల్, నవంబర్ 30

ఇక్కడికి పన్నెండు మైళ్ళ దూరంలోని జామురియా బజార్‌లో ప్రేలుడు వస్తువుల గిడ్డంగికి నిన్నటి దినం అగ్ని ప్రమాదం సంభవించిన ఫలితంగా 30 మంది మరణించారు, 200 మంది గాయపడ్డారు.

ప్రేలుడు వస్తువుల గిడ్డంగి ప్రక్కనే ఉన్న వెల్డింగు షాపులో గ్యాస్ మండటం వల్ల ప్రమాదం జరిగినది.

ప్రమాదం జరిగిన వెంటనే ఏడుగురు మరణించారు, తర్వాత 23 మంది తీవ్ర గాయాలకు లోనై మృతి చెందారు.

ప్రేలుడు వల్ల గిడ్డంగి పైకప్పు లేచిపోయినది ప్రేలుడు శబ్దానికి పరిసర ప్రాంతం అంతా భయంకరంగా కంపించినది. గిడ్డంగి చుట్టుప్రక్కల దుకాణాలన్నీ కూడా తగులబడి పోయాయి.

సాయంత్రం 5 గంటల తర్వాత ప్రమాదం సంభవించినది. అగ్ని మాపక దళాల వారు, స్థానిక పోలీసులు,ప్రజల సహాయంతో అర్ధరాత్రి సమయానికి మంటలను అర్పివేసారు.

మరణించిన వ్యక్తులు వారం వారం జరిగే సంత చూడటానికి వచ్చి ప్రమాదంలో చిక్కుకోవటం జరిగినది.

విచారణ ప్రారంభం

ఈ ప్రమాదంపై భారత ప్రభుత్వం అప్పుడే విచారణ ప్రారంభించినదని బెంగాల్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ నేడు ప్రకటించారు. ఇది కేంద్రానికి చెందిన విషయం గనక తాము దీని గురించి కేంద్రానికి వ్రాసినట్టు ఆయన తెలిపారు.

న్యూఢిల్లీలో లోక్‌సభలో నేడొక వాయిదా తీర్మానంపై ప్రసంగిస్తూ కేంద్ర గృహ నిర్మాణ, సరఫరా శాఖల ఉపమంత్రి శ్రీ ఎ. కె చందా అసన్‌సోల్‌లో ప్రేలుడు వస్తువులను ప్రభుత్వానుమతి లేకుండా నిల్వచేశారని చెప్పారు.

అక్కడ ప్రేలుడు పదార్థాలు నిల్వ చేయటానికి తాను లైసెన్స్ ఇవ్వలేదని కలకత్తాలోని ప్రేలుడు పదార్థాల ఇన్‌స్పెక్టర్ ప్రభుత్వానికి తెలిపారని ఆయన అన్నారు. ఈ విషయంపై దర్యాప్తులు జరుగుతాయని, ఇన్‌స్పెక్టర్ ప్రమాద స్థలానికి వెళ్ళాడని ఆయన అన్నారు.

స్పీకర్ వాయిదా తీర్మానాన్ని తోసివేశారు.

రాకెట్ల పోటీ

వాషింగ్టన్, నవంబర్ 30

చంద్రమండలానికి రాకెట్లు ప్రయోగించే పోటీలో రష్యా కంటె అమెరికా పరు సంవత్సరాలు వెనకబడి వున్నట్లు అమెరికన్ రాకెట్ నిపుణులు నేడు అన్నారు.

ఆరవ సారి అమెరికా ప్రయోగించిన రాకెట్ కూడా విఫలమైన సందర్భంగా వారు పై అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

అమెరికన్ సైనిక పరిశోధనా కేంద్ర ప్రధానాధికారి ఒక పత్రికా వ్యాసం వ్రాస్తూ, యీ రంగంలో రష్యా స్థాయి అభివృద్ధి సాధించడానికి పద్నాలుగు సంవత్సరాల అనవరత జాతీయ కృషి అవసరమని అన్నారు.

'వాషింగ్‌టన్ స్టార్' అనే పత్రికలో రాడనీ రాకెట్, ఏరో నాటిక్స్ వ్యవహారాలకు చెందిన ఒక అధికారి వ్యాసం వ్రాస్తూ, సంవత్సరంలో రష్యా స్థాయికి అభివృద్ధి సాధించ గలమనుకున్నాం గాని దీనికి ఐదు సంవత్సరాలు పట్టేట్లున్నదని అంతా అంటున్నారు. 1960 లోగా రష్యా సాధించిన విజయాలను సాధించడం అమెరికాకు సాధ్యంకాదని వాషింగ్‌టన్ స్టార్ 'శాస్త్ర విజ్ఞాని' వ్రాశాడు.

లోక్ సభలో ఓటింగ్ వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ [illegible]

లోక్ సభ నేడు ఆమోదించ[illegible]సిన రాజ్యాంగ (ఎనిమిదవ సవరణ) బిల్లుపై ఓటింగ్ "అసాధారణ పరిస్థితుల కారణంగా" స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ రేపటికి వాయిదా చేశారు.

సభ్యులు రెండు సార్లు ఓటు చేసిన తర్వాత స్పీకర్ ఈ విషయం ప్రకటించారు.

మొదట సభ్యులు ఆటోమేటిక్ యంత్రం ద్వారా ఓటు చేశారు. బిల్లుకు అనుకూలంగా 242, వ్యతిరేకంగా 11 ఓట్లు వచ్చాయి. ఇద్దరు సభ్యులు తటస్థంగా ఉండిపోయారు. అంటే బిల్లు ఆమోదించ బడటానికి 11 ఓట్లు వచ్చాయన్న మాట. అప్పుడు కొందరుసభ్యులు తమ ఓట్లను యంత్రం సరిగా రికార్డు చేయలేదని అన్నారు. దానిపై స్పీకర్ డివిజన్ జరిపించారు. అయినప్పటికీ సభ్యులకు సంతృప్తి కలుగలేదు. ఆ అయోమయ స్థితిలో స్పీకర్ ఓటింగును రేపటికి వాయిదా వేశారు.

లోక్‌సభ చరిత్రలో ఇలాటి సంఘటన జరగటం ఇదే తొలిసారి. అయితే నాలుగేళ్ల క్రితం ఒక రాజ్యాంగ సవరణ బిల్లును సెలెక్టు కమిటీకి సమర్పించటానికి ఉద్దేశించబడిన తీర్మానం రావలసిన్న ఓట్లు రాక వీగిపోవటం సంభవించినది. నేటి బిల్లు హరిజన, గిరిజనులకు శాసన సభలలో స్థానాలను రిజర్వు చేసే పద్ధతిని మరో 10 సంవత్సరాల పాటు పొడిగించటానికి ఉద్దేశించినది.

ఒట్టావా, నవంబర్ 29

ఐక్యరాజ్య సమితి అత్యవసర సేనలోని ఒక కెనేడియన్ సైనికుడు గాజా ప్రాంతంలో తుపాకితో కాల్చి చంపబడ్డాడని ఇక్కడి కెనేడియన్ సైనిక కార్యాలయం ప్రకటించినది. వివరాలు తెలియలేదు.

బొంబాయిలో చైనీస్ దౌత్య కార్యాలయం సంఘటన

లోక్‌సభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 30

బొంబాయిలోని చైనా దౌత్య ప్రతినిధి వర్గ కార్యాలయంలో జరిగిన సంఘటనలో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులనూ ప్రభుత్వపు అంగీకారం లేకుండా దేశం వదలి వెళ్ళకుండా చూడ వలసిందని భారత ప్రభుత్వం అమెరికా, చైనా రాయబారులకు సలహా ఇచ్చిందని ప్రధాని నెహ్రూ నేడు లోక్ సభలో వెల్లడించారు. ఈ విషయంలో విచారణ జరుగుతున్నదని కూడా ఆయన అన్నారు.

శ్రీ బ్రిజ్‌రాజ్‌సింగ్ నేడు ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై శ్రీ నెహ్రూ మాట్లాడుతూ చైనా, అమెరికాల ప్రతినిధులిద్దరూ విదేశాంగ శాఖ కార్యాలయానికి వచ్చి ఈ సందర్భంలో తమతమ కథనాలను వివరించారని కూడా శ్రీ నెహ్రూ అన్నారు. అయితే వీరు వెల్లడించిన వివరాలు పరస్పర విరుద్ధాలుగా ఉన్నాయనీ, ఇవి వాస్తవికతకు సంబంధం లేకుండా కట్టుకథల వలె ఉన్నాయని కూడా శ్రీ నెహ్రూ వివరించారు.

రాయబార వర్గాలకూ, దౌత్య ప్రతినిధి వర్గాలకూ ఉన్న హక్కులలో కొన్ని తేడాలున్నాయనీ, అయితే దౌత్య ప్రతినిధి వర్గాల సభ్యులకు కూడా కొన్ని విషయాలలో విస్తృతమైన హక్కులు చూపబడుతున్నాయనీ ఆయ అన్నారు.

ఈ సంఘటనలో పోలీసు సమ[illegible] ఒకటి అంతర్జాతీయ దౌత్య సంబంధ[illegible] సమస్య మరొకటి ఇమిడి ఉన్నాయ[illegible] శ్రీ నెహ్రూ వివరించారు. ఇరు ప[illegible]లలో ఒకటి పోలీసులను ఫిర్యాదు [illegible] సప్పుడు పోలీసు ప్రమేయం వస్తుంద[illegible] కాని ఇరు పక్షాలూ విదేశాంగ శాఖ[illegible] ఫిర్యాదు చేయటం తప్ప పోలీసు[illegible] ఫిర్యాదు చేయలేదని ఆయన అన్నా[illegible]

ఈ సంఘటన వల్ల సభ్యులు [illegible]డించిన శ్రద్ధను తాను అర్థం చేసుకోగలననీ, గత రెండు మూడు రోజులలోను జరిగిన ఈ సంఘటన [illegible]

(మిగతా 4 వ పేజీలో)

వికారినామ సంవత్సరం
మంగళవారం, డిసెంబర్ 1, 1959
మార్గశిర శుద్ధ పాడ్యమి
పాడ్యమి మ॥ 12-22
జ్యేష్ఠ సా॥ 5-47
వర్జ్యం రా॥ 1-14 మొ॥ 2-44కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబరు : 4950

మంగళవారం, డిసెంబర్ 1, 1959

సరిహద్దు సమస్య

చైనా పట్ల భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని లోక్ సభ ఆమోదించింది. ప్రతిపక్షాల వారు ప్రతిపాదించిన సవరణ తీర్మానాలన్నీ వీగిపోయినవి.

చైనా దురాక్రమణపై జరిగిన బ్రహ్మాండమైన చర్చ ఫలితంగా భారత ప్రభుత్వ వైఖరి మరింత స్పష్టమైనది. సరిహద్దుల రక్షణ విషయంలో ఎవరికైనా అనుమానాలు ఉన్నట్లయితే, శ్రీ నెహ్రూ చేసిన ప్రసంగాల వల్ల అవి పటాపంచలు కాగలవనటంలో సందేహం లేదు. సరిహద్దుల రక్షణ విషయంలో భయ సందేహాలకు తావు లేదని ప్రధాన మంత్రి స్పష్టంగా ప్రకటించారు. మన రక్షణ దళాలు మన సరిహద్దులను రక్షించటానికి సర్వవిధాలా సంసిద్ధంగా ఉన్నాయని శ్రీ నెహ్రూ అభయహస్త మిచ్చారు. చైనా బెదిరింపులకు, బలప్రయోగానికి భయపడి పోయి భారత దేశం తన హక్కులను వదులుకొనటం అన్న ప్రశ్న లేనే లేదు. శాంతియుతమైన సంప్రదింపుల ద్వారా సరిహద్దు వివాదాలపరిష్కారానికిచైనా సమ్మతిస్తే సరేసరి. శాంతియుత పరిష్కారానికి ఇండియా ఎప్పుడూ సిద్ధమే. సైనిక చర్యల ద్వారానే చైనా దళాలను మన భూభాగంనుంచి తరిమివెయ్యాలనటం అవివేకం. సంప్రదింపుల ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించ గలిగితే, అది ఉభయ దేశాలకు శ్రేయస్కరం. ఈ పద్ధతి విఫలమైతే, దురాక్రమణ దారులను తరిమివేయటానికి ఏమి చర్యలు తీసుకోవాలన్నది మన రక్షణ దళాలకు సంబంధించిన విషయం. ఇందుకు తగు చర్యలు గైకొన బడగలవని మనం ఆశించవచ్చు. ఈ విషయంలో భారత ప్రజలు యావన్మందీ ప్రభుత్వాన్ని బలపరచ గలరనటంలో సందేహం లేదు.

ప్రధాన మంత్రి ప్రసంగాల వల్ల మరొక విషయం కూడా స్పష్టమైనది. చైనా వల్ల మనకు ప్రమాదం లేదన్న అభిప్రాయాన్ని ఆయన మార్చుకున్నారు. రష్యాలో కానవచ్చే శాంతి కాంక్ష చైనాలో కానరాకపోటం లేదని ఆయన అన్నారు. పైగా, చైనాకు గర్వం, పొగరు ఎక్కువని, రాజ్య విస్తరణ కాంక్ష కూడా ఉన్నదని శ్రీ నెహ్రూ ప్రకటించారు. శ్రీ నెహ్రూ ఈ విషయాన్ని గుర్తించటం ఆశాజనకం. చైనాపట్ల దృఢ వైఖరిని అవలంబించ టానికేమి, సరిహద్దుల రక్షణ బాధ్యతను సైన్యం చేతులో పెట్టడానికేమి, నేపాల్, భూటాన్ దేశాలపై దాడి జరిగితే, దానిని భారత దేశంపై జరిగిన దాడిగా పరిగణిస్తామని ప్రకటించ టానికేమి ఇదే ప్రధాన కారణం.

చైనా దురాక్రమణ చర్యలను పురస్కరించుకొని కొందరు సభ్యులు మన తటస్థ విధానాన్ని విమర్శించారు. ఇది నిజంగా ఎంతైనా విచారకరం. మన తటస్థ విధానానికి, చైనా దురాక్రమణకు అసలు సంబంధం లేదు. మనం సైనిక కూటాలలో చేరితే ఈ దురాక్రమణ జరిగి ఉండేది కాదనటానికి ఎట్టి ఆధారం లేదు. పైగా, భారత దేశం కూడా సైనిక కూటాలలో చేరినట్లయితే, ఈ దురాక్రమణ ఇంతటితో ఆగేది కాదు. అది మరొక ప్రపంచ సమస్యగా పరిణమించి, అశాంతికి, అల్లకల్లోలానికి దారి తీసేది. ఇదీ గాక, భారత దేశం తన సరిహద్దులను తను రక్షించుకోగల శక్తి, విశ్వాసం కలిగి ఉన్నప్పుడు, ఇతర దేశాల సైనిక సహాయాన్ని అర్థించటం అన్న ప్రశ్న అసలు ఉత్పన్నం కాదు.

చైనాతో వివాదానికి తటస్థ విధానమే కారణమట
రాజగోపాలాచారి విమర్శ

కోయంబత్తూర్, నవంబర్ 29

భారత ప్రభుత్వం అధికారకూటాలు వేనితోనూ చేరకుండా అవలంబించిన తటస్థ విధానమే ప్రస్తుతం చైనాలో వచ్చిన సంఘర్షణలకు కారణమనీ, భారత దేశానికి మిత్ర రాజ్యంగా నటిస్తూ చైనా ప్రస్తుతం క్లిష్ట పరిస్థితిని సృష్టించినదనీ స్వతంత్ర పార్టీ నాయకుడు రాజాజీ నేడిక్కడ అన్నారు.

స్వతంత్ర పార్టీ కోయంబత్తూరు జిల్లాసభలో రాజాజీ ఉపన్యసించారు.

హంగరీ విషయంలో సమితిలో జరిగిన చర్చలలో మన దేశం అమెరికా వ్యతిరేక వైఖరిని అవలంబించి ఉండకపోయినట్లైతే, అమెరికా ప్రస్తుతం భారత దేశానికి సహాయంచేసి ఉండేదని రాజాజీ అన్నారు. భారత భూభాగాలపై చైనా దురాక్రమణ జరిపిందన్న విషయాన్ని ప్రధాని నెహ్రూ గత 5 సంవత్సరాలుగా రహస్యంగా దాచిపెట్టారనీ, కానిచైనామాత్రం మన భూభాగాలలో రోడ్లను నిర్మించిందని శ్రీ రాజాజీ వివరించారు. భారత ప్రభుత్వ విధానం విఫలమైందని ఈ సంఘటనల వల్ల రుజువైనది కనుక ప్రస్తుతం ఈ సమస్యల పరిష్కారానికి అవలంబించవలసిన విధానాన్ని ప్రజలు జాతీయ దృష్టితో నిర్ణయించాలని ఆయన అన్నారు.

చైనా దురాక్రమణలు దేశంలో కొంత భయ భావాన్ని సృష్టించాయనీ, అందువల్ల యుద్ధం వాస్తవానికివచ్చినా, రాకపోయినా పెద్ద మొత్తాలు రక్షణ కార్యక్రమాలకు ఖర్చు చెయ్యవలసి ఉంటుందనీ ఆయన అన్నారు. చైనా వైఖరివల్లనైనా భారతప్రభుత్వం తన విధానాలను మార్చుకొంటే తాను ఆ మార్పును హర్షించి, ఈ మార్పుకు కారణమైన చైనాకు కృతజ్ఞత వెల్లడించగలనని శ్రీ రాజాజీ వివరించారు.

పార్టీనిధికిగాను రాజాజీకి 20 వేల రూపాయలు ఈ సమావేశంలో సమర్పించబడింది.

నెహ్రూ విధానాల పట్ల శాంతి మండలి హర్షం

అహ్మదాబాద్, నవంబర్ 29

శాంతియుత విధానాలద్వారా దేశ రక్షణ బాధ్యతను నిర్వహిస్తున్న ప్రధాని నెహ్రూను పూర్తిగా సమర్థిస్తున్నట్టు అఖిలభారత శాంతి మండలి ఒక తీర్మానంలో స్పష్టంచేసినది.

ఇండియా - చైనా సంబంధాలపై ఒక సుదీర్ఘ తీర్మానాన్ని మండలి ఆమోదించినది.

భారతీయులంతా పార్టీ విభేదాలను విస్మరించి ప్రధాని నెహ్రూకు అండగా నిలవాలని మండలి విజ్ఞప్తి చేసినది.

ఇల్లు వదులుకోలేక ఆత్మహత్య!

కేప్ టౌన్, నవంబర్ 28

కేప్ టౌన్ పట్టణాన్ని తెల్లవారు ఉండే ప్రాంతంగా నిర్ణయించి నందున తాము తమ ఇల్లు వదిలి వెళ్ళిపోవలసి ఉంటుందని తెలిసి ఫ్రెడ్రిక్ మాబెల్ అనే 58 సంవత్సరాల వల్ల లారీ డ్రైవర్ ఆత్మహత్యచేసుకున్నాడు. 30 సంవత్సరాలుగా ఆయన ఆ ఇంట్లో ఉంటున్నాడు.

హైద్రాబాద్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడుగా

డాక్టర్ లక్ష్మీనర్సయ్య ఎన్నిక
శ్రీ భోజరెడ్డికి ఉపాధ్యక్ష పదవి

హైద్రాబాద్, నవంబర్ 30

హైద్రాబాద్ జిల్లా పరిషత్తుకు శాసన సభ్యులు డాక్టర్ యం లక్ష్మీనరసయ్యగారు అధ్యక్షులుగను, శాసన పరిషత్తు సభ్యులు శ్రీ భోజరెడ్డి ఉపాధ్యక్షులుగను పేరు ప్రగ్రేసుగా ఎన్నికయ్యారు. అధ్యక్ష, ఉపాధ్యక్షులు రెండూ కాంగ్రెస్ పార్టీ వారే.

జిల్లా పరిషత్తు ఎన్నిక సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీ డిటియా అధ్యక్షత వహించారు. అధ్యక్ష స్థానానికి డాక్టర్ లక్ష్మీనరసయ్యగారి పేరును రెవిన్యూ మంత్రి కొండా వెంకట రంగారెడ్డి ప్రతిపాదించగా, ఇరిగేషన్ మంత్రి జె. వి. నరసింగ రావు బలపరిచారు. వేరే యితర నామినేషన్లు ఏవీ లేనందున డాక్టరు లక్ష్మీనరసయ్యగారు అధ్యక్షులుగా ఎన్నికైనట్లు ఎన్నికాధికారియైన సభాధ్యక్షులు శ్రీ డిటియా ప్రకటించారు. ఉపాధ్యక్ష పదవికికూడా శ్రీ భోజిరెడ్డి పేరు ఒక్కటే ప్రతిపాదింపబడగా వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

హైద్రాబాద్ జిల్లా పరిషత్తులో సభ్యులు మొత్తం 42 మంది. వీరిలో 8 మంది జిల్లాకు సమితుల అధ్యక్షులు, ఒకరు మాత్రం జిల్లాకులేర్పడని గ్రామ పంచాయతీల తరపున ఎన్నికైన ప్రతినిధి. వీరు గాక 18 మంది శాసన సభ్యులు, నల్గురు శాసన పరిషత్తు సభ్యులు, నల్గురు లోక్ సభ సభ్యులు, ఇద్దరు రాజ్యసభ సభ్యులు, నల్గురు కోఆప్షన్ సభ్యులు.

నెల్లూరు

నెల్లూరు జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా శ్రీ యన్. చెంచు రామానాయుడు (శాసన సభ్యులు) గారు సోమవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా శ్రీ కె. చంద్రశేఖర్ రెడ్డి ఎన్నికయ్యారు. వీరిరువురూ కాంగ్రెస్ అభ్యర్థులే.

వరంగల్లు

వరంగల్లు జిల్లా పరిషత్తు అధ్యక్ష ఎన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ జి. గోపాల రెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థి వెంకట్రామ నర్సయ్య అత్యధిక మెజారిటీతో ఓడించారు. ఉపాధ్యక్షులుగ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ధర్మారెడ్డి ఎన్నికయ్యారు. అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలకు జిల్లా పరిషత్తు ప్రత్యేక సమావేశం వరంగల్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం నాడు జరిగింది.

డాక్టర్ ఎమ్. లక్ష్మీ నర్సయ్య

సంగీత కళాభివృద్ధి
శ్రీ కేస్కర్ అభిభాషణ

ఖైరాఘర్, నవంబర్ 29

సంగీత కళ అభివృద్ధిని సాధించడానికి విమర్శకులూ, శ్రోతలూ ఎంతో అవసరమని, సంగీతం పట్ల ప్రజలకుగల అభిరుచిపై కూడా ఈ కళ అభివృద్ధి ఆధారపడి ఉన్నదనీ కేంద్ర సమాచార శాఖా మంత్రి శ్రీ కేస్కర్ నేడిక్కడ అన్నారు.

శ్రీ కేస్కర్ ఇచ్చట ఉన్న భారతీయ సంగీత విశ్వవిద్యాలయంలో ప్రథమ స్నాతకోపన్యాసం ఇచ్చారు.

గాయకుడే సంగీతం మంచి చెడ్డలను నిర్ణయించ గల సమర్థుడన్న తప్పుడు అభిప్రాయం ఉన్నదనీ, ఈ దురభిప్రాయాన్ని తొలగించ వలసిన అవసరం ఉందనీ శ్రీ కేస్కర్ అన్నారు.

గాన కచేరీలలో అనువైన వాతావరణాన్ని సృష్టించడం, తాళ, లయల మధ్య సమన్వయాన్ని సాధించడం మొదలైన పనులను ఈ విశ్వ విద్యాలయం చేయవలసి ఉంటుందని కూడా శ్రీ కేస్కర్ అన్నారు. గాయకుడు, తబల వాయిద్యకుడూ సమన్వయంతో పని చేసి సౌష్ఠవమైన ప్రదర్శనను సాధించాలని ఆయన వివరించారు.

ఈ సంగీత విశ్వవిద్యాలయం సంగీతబోధనకు చక్కటి సంప్రదాయాలను సృష్టించడానికి చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

ప్రతిరాష్ట్రంలోనూ సంగీతోపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి ప్రత్యేక సంస్థలను స్థాపించాలని ఆయన సూచించారు.

పూర్వపు మహారాజుల స్థానాన్ని ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం ఆక్రమించినందువల్ల సంగీతంలో ఉత్తమ ప్రమాణాల సృష్టికి ప్రభుత్వం పూనుకుంటుందనీ, సంగీతాభివృద్ధి కార్యక్రమాలను సమర్థులైన వారి చేతులో నుంచడం జరుగుతుందనీ ఆయన అన్నారు.

వేదకాలం నుంచి నేటి వరకు జరిగిన సంగీతాభివృద్ధిని సమీక్షించి, సంగీత విద్యార్థులు కొన్ని పద్ధతులకు, సాంప్రదాయాలకు మాత్రమే కట్టుబడి ఉండకుండా అన్ని రకాల సాంప్రదాయాలను, బాణీలను ఆకలింపు చేసుకోవాలని ఆయన సలహా నిచ్చారు.

కొత్త 25 నయాపైసల నాణేలు

న్యూఢిల్లీ, నవంబర్ 29

డిసెంబర్ 1 వ తేదీ నుంచి కొత్త 25 నయాపైసల నాణెములు ప్రచారంలోనికి వస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ వారు నేడొక ప్రకటన చేశారు. ఈ కొత్త నాణెములు వచ్చినా ఇప్పుడు అమలులో వున్న పావులా నాణెముల ఉపసంహరణ జరగదట. ఈ క్రొత్త నాణెము స్వచ్ఛమైన నికెలు నాణెము. బరువు 2.5 గ్రాములు. ప్రచారంలో ఉన్న పావలా నాణెముల కన్నా ఈ కొత్త 25 నయాపైసల నాణెం తక్కువ ఉంటుందట.

నగర దళిత జాతీయ కార్యవర్గ సమావేశం

హైద్రాబాద్, నవంబర్ 29

నగర దళిత జాతీయ కార్యవర్గ సమావేశం గత శుక్రవారం విరాట్ భవనము (ముచ్చుకుందా నగర్) లో అధ్యక్షులు శ్రీ సి. ఈశ్వర్ రావ్ అధ్యక్షతతో జరిగినది. నగరంలో ఉన్న 29 వార్డులలో ఆర్గనైజర్లు, చీఫ్ ఆర్గనైజర్లు నియమింపబడి వారి ద్వారా ఆయా వార్డులలో ప్రాథమిక సభ్యుల నియామకం ఒక మాసంలోగా పూర్తి చేయాలని తీర్మానించ బడింది.

చైనా పట్ల నెహ్రూ విధానానికి మున్షీ సమర్థన

బొంబాయి, నవంబర్ 29

సరిహద్దు లవిషయంలో ప్రజలు వెల్లడించిన అభిప్రాయాలను ప్రధాని నెహ్రూ మన్నించారనీ, పార్లమెంటు నెర్పులలో ఆయన ఇచ్చిన సమాధానాలలో దేశానికి సాహసోపేతమైన మార్గాన్ని స్పష్టంగా చూపినందుకు తాను ప్రధానిని అభినందిస్తున్నాననీ స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ మున్షి నేడిక్కడ ఒక ప్రకటన చేశారు.

చైనా దురాక్రమణను ప్రతిఘటించడానికి ప్రభుత్వం చేస్తున్న కృషితోసర్వవిధాలా సహకరించడం మన ధర్మమనీ, జాతీయ భద్రతను, భారత భూభాగాన్నూ అపహరించ కుండుటకు ఎటువంటి త్యాగాలకైనా మనం సిద్ధంగా ఉండాలనీ శ్రీ మున్షీ హెచ్చరించారు.

తటస్థ విధానం పట్ల ఎవరికీ తీవ్ర అభిప్రాయ భేదాలు లేవనీ, అయినప్పటికీ ఆ విషయాలను చర్చించడం ప్రస్తుతం అప్రస్తుతమని శ్రీ మున్షీ అన్నారు.

ప్రధాని నెహ్రూ తనతాజా లేఖలో చేసిన ప్రతిపాదనలను చైనా అంగీకరించే అవకాశాలు లేవని తాను భావిస్తున్నానని, ఒక వేళ ఆ ప్రతిపాదనలను చైనా ఆమోదించినా తన దురాక్రమణ విధానాలకు చైనా స్వస్తి చెపుతుందన్న నమ్మకం లేదని శ్రీ మున్షీ అన్నారు.

చైనా దురాక్రమణ విధానాలను ప్రతిఘటించడానికి ప్రధాని తీసుకునే చర్యలన్నిటినీ కమ్యూనిస్టేతర రాజ్యాలు సమర్థించగలవని తాను విశ్వసిస్తున్నానని కూడా శ్రీ నెహ్రూ అన్నారు. ప్రజలుకూడా అవసరమైతే తమ విభేదాలను పూర్తిగా విస్మరించి ప్రధాని నెహ్రూను సమర్థించగలరని శ్రీ మున్షీ అన్నారు.

సాంకేతికవిద్యార్థులకు కేంద్ర స్కాలర్ షిప్పులు

న్యూఢిల్లీ, నవంబర్ 29

ఈ ఆర్థిక సంవత్సరంలో సాంకేతిక విద్యార్థులకు స్కాలర్ షిప్పు లిచ్చే స్కీమును శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ నేడు ప్రకటించినది. వెన్వెంటనే అమలులోనికి వచ్చే ఈ స్కీముక్రింద ఈ సంవత్సరం 1039 మంది సాంకేతిక విద్యార్థులకు, తలిదండ్రుల ఆధారంగా స్కాలర్ షిప్పులిస్తారు.

సంవత్సరంలో 12 నెలలకూ, నెలకు 75 రూపాయల చొప్పున యింజనీరింగు, టెక్నాలజీ డిగ్రీకోర్సులు చదువుతున్న తెలివిగల పేద విద్యార్థులకు స్కాలర్ షిప్పు యిస్తారు. డిప్లొమా కోర్సు చదివే విద్యార్థులకు నెలకు యాభై రూపాయల స్కాలర్ షిప్పు లభిస్తుంది. ఇదిగాక, ఈ స్కాలర్ షిప్పు సౌకర్యం పొందుతున్న విద్యార్థులకు జీతం మాఫీ చేయవలసిందిగా ఆయా శాలేజి, విద్యా సంస్థల యజమానులను ప్రభుత్వం కోరుతుంది. వారు ఫీజు మాఫీ చెయ్యని పక్షంలో జీతం మొత్తం కూడా కలిసి వచ్చేందుకు వీలుగా స్కాలర్ షిప్పు మొత్తాన్ని ప్రభుత్వం పెంచుతుంది.

సాంకేతిక విద్యా విషయాలకు సంబంధించిన ఆల్ ఇండియా కౌన్సిల్, కేంద్ర విద్యా సలహా బోర్డు, ఎస్టిమేట్స్ కమిటీ యింకా యితర సంఘాల సిఫారసుల ననుసరించి పీడలైన తెలివి గల విద్యార్థుల సౌకర్యార్థం ఈ స్కాలర్ షిప్పుల స్కీమును ప్రభుత్వం ప్రారంభించింది.

ఈ సంవత్సరం యిచ్చే 1039 స్కాలర్ షిప్పులలో 692 డిగ్రీ కోర్సు సాంకేతిక విద్యార్థులకు, 347 డిప్లొమా విద్యార్థులకు యిస్తారు. డిప్లొమా విద్యార్థుల స్కాలర్ షిప్పులన్నీ పాలిటెక్నిక్ విద్యా సంస్థలలో మొదటి సంవత్సరంచదువుతున్న విద్యార్థులకు యిస్తారు. డిగ్రీ కోర్సు స్కాలర్ షిప్పులలో 583 మొదటి సంవత్సరం డిగ్రీకోర్సు సాంకేతిక విద్యార్థులకు యిస్తారు. మిగతా 109 మాత్రం పై తరగతుల లోని విద్యార్థులకు ఇస్తారు.

జకార్తాలో విదేశీయులపై నిషేధాలు

జకార్తా, నవంబర్ 29

ఇండొనీషియా రాజధానినగరమైన జకార్తాలో విదేశీయుల నివాసాన్ని నిషేధిస్తూ సైనికచట్టం ప్రకారం నేడు ఉత్తర్వు జారీచేయబడింది. శాంతి భద్రతలను సంరక్షించే ఉద్దేశంతో ఈ ఉత్తర్వును చేసినట్లు నగర సైనిక దళాధిపతి విరహాధికుసుమ ప్రకటించారు.

పెకింగ్ ప్యాసు పోర్టులతో ప్రస్తుతం ఇండొనీషియాలో ఉన్న 10 లక్షల మంది చైనీయులను అదుపు చేయడానికే ఈ ఉత్తర్వులు చేయబడినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

భారత దేశం ఉత్తర సరిహద్దు పుట్టుపూర్వోత్తరాలు-2

నిజం ఆలోచిస్తే ఇండియా పైన కుమార్తెను పెండ్లాడి శుల్కంగా దండయాత్రలు జయప్రదంగా సాగింది వాయువ్య దిశనించేగానీ ఉత్తర దిశ నుంచి కాదు. మహమ్మదు ఘోరీ 12 వ శతాబ్ది చివరిపాదంలో సాగించిన దండయాత్రతో ముస్లిముల ఆక్రమణ ప్రారంభమయింది. ఆ తరువాత అయిదు శతాబ్దాల పాటు అనేక మంది ముస్లిం రాజులు హిమాలయాల వరకు తమ సార్వభౌమత్వాన్ని వ్యాపింపజేసుకున్నారు. నిజానికి భారతదేశం ఉత్తర సరిహద్దు ప్రాముఖ్యం నానాటికీ క్షీణించిపోతోన్నది. వాయు వ్యతిక్కునే దృష్టి కేంద్రీకృతమైంది ఇద్దరు ముస్లిం రాజులూ. చక్రవర్తులూ టిబెట్టును జయించి తమ రాజ్యాన్ని హిమాలయాలకావల కూడా విస్తరింపజేసుకోటానికి ప్రయత్నించారు. 1205 లో మహమ్మద్ బిన్ బాతియార్ పెద్ద సైన్యాన్ని వెంటబెట్టుకుని అస్సాం గుండా టిబెట్ లోకి ప్రవేశించారు. అతడు కొంత దూరం పురోగమించి వెనుదిరిగి పోవలసివచ్చింది. తిరిగి పోతూండగా కామరూప చక్రవర్తి అతన సైన్యాన్ని చికాకు పరచి చెల్లాచెదరు చేశాడు. 1225 లో మహమ్మద్ తుగ్లక్ మరో సైన్యాన్ని పంపించాడు కాని, అదిహిమాలయ పర్వత కనుమల లోనేనామరూపాలు లేకుండా నాశనమైపోయింది. ఈరెండుదండయాత్రలూ యిలా విపరీతంగా పరిణమించడంతో భారతీయ చక్రవర్తులు తమ రాజ్య విస్తరణ కాంక్షను హిమాలయాలకే పరిమితం చేసుకున్నారు. మొగలుల దృష్టిలో ఈ పర్వతాలు భగవంతుడేర్పరచిన సహజ సరిహద్దులు. ఈ సరిహద్దులను జాగ్రత్తగా కాపాడుకుంటూ ఉండాలే గాని వాటిని దాటుకూడదు కాని మొగలులు ఆ పర్వతాల అంచు వరకూ తమ రాజ్యాన్ని విస్తరింప చేసుకున్నారు. బాబరు కాలంలో అతని సామ్రాజ్యం సుప్రతిష్ఠితం కాలేదు. హుమయూన్ తన సింహాసనాన్ని కొంత కాలం పాటు పోగొట్టుకో వలసి వచ్చింది. అతని రాజ్యం కూడా దుర్భలంగా ఉండేది. కాని 1576 నాటికి అక్బరే ఈ హిమాలయ ప్రాంతాలలో తన అధికారాన్ని స్థిరపరచుకో గలిగాడు. 1666 లో ఇండియాను సందర్శించిన ఫ్రెంచి యాత్రికుడు థెవెనో వ్రాసిన దానిని బట్టి "ఆయుధ్" లేక 'హౌద్' అనే రాష్ట్రంలో ఈ చక్రవర్తికి చెందిన ఉత్తర ప్రాంతాలన్నీ చేరి ఉండేవని తెలుస్తున్నది. 'ఆయుధ్' లేక' హౌద్' అనేవి హిమవత్ అనే పదానికి సంకరమైన పర్యాయ పదాలని కన్నింఘామ్ అభిప్రాయం. హిమవత్ను గ్రీకులు ఎముడోస్ అనీ, హిమోన్ అనీపిలిచేవారు. కన్నింఘామ్ అభిప్రాయమే సరియైనదని తోస్తున్నది. 'ఆయుధ్' 'హౌద్' అయి ఉండటానికి వీలులేదు. ఎందు కంటే 'ఆయుధ్' లో ఉన్నట్లు థెవెనో పేర్కొన్న కొన్ని ప్రాంతాలుహౌద్ లో లేవు. ఒక వేళ ఆయుధ్ హౌదేఅనుకున్నా మొగల్ సామ్రాజ్యం హిమాలయాల వరకూ విస్తరించి ఉండేదనే సిద్ధాంతానికి దానివల్ల భంగం కలగదు. ఎయినీ అక్బరీలో హౌథ్ రాష్ట్రం ఉత్తర సరిహద్దు హిమాలయ పర్వతాలే అని పేర్కొనబడింది. హిమాలయ సరిహద్దు వెంటఉన్న కొండజాతుల నాయకులను అదుపులో ఉంచి వారివద్దనుంచి కప్పం వసూలు చేయటానికి ఫౌజుదారులనే సైనికాధికారులని సరిహద్దు ప్రాంతాలలో ఉంచేవారు.

ఉత్తర సరిహద్దుకు ఆ కొసన ఉన్న కాశ్మీరూ, ఈ కొసన ఉన్న అస్సాం ఈ కాలంలో చాలా అల్లకల్లోలంగా ఉండేవి. అవి రెండూ ఇండియాలో అంతర్భూతమైనవే. ఈ రెండు ప్రాంతాల మధ్య సంబంధబాంధవ్యాలు ఉండేవి. 12వ శతాబ్దినాటి రాజతరంగిణి అనే కాశ్మీరు చరిత్ర లో సంధిమల్ లలితాదిత్యముక్తాపీడా, కామరూపని సందర్శించి నట్లు ఉంది. కాని ముస్లిం పరిపాలకులు ఉత్తర భారతంలోని మిగతా ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోగలిగినంత తేలికగా ఈ రెండు ప్రాంతాలను అంకెకు తెచ్చుకోలేక పోయారు. 1586 లో అక్బరు కాశ్మీరును తన రాజ్యంలో కలుపుకున్నాడు. కాని లడక్ స్వాతంత్ర్యంగా ఉండిపోయింది. 1640 లో లడక్ టిబెట్ తో పోరాడి కైలాస పర్వతం మానసరోవరంతో సహా గౌరీ ఖోరసు (వెనుకటి టిబెట్) ప్రాంతాన్ని యావత్తూ స్వాధీనపర్చుకుంది. కాని కొన్ని యేళ్ళ తర్వాత సంభవించిన యుద్ధంలో ఫలితం వ్యతిరేకమయింది. 1684 లో లడక్ మొగల్ సార్వభౌమత్వాన్ని శిరసావహించి వారి సైనిక సహాయాన్ని అర్థించింది. ఔరంగజేబు చక్రవర్తి సైన్యాన్ని పంపించి టిబెటన్ లను గెంటివేయించాడు. కాని మొగలు సైన్యం తిరోగమించగానే టిబెటన్ లు తిరిగివచ్చి రాజు డెలెగ్స్ సమ్‌గియాల్ ను దాసోహం అనిపించి తాము పెట్టిన షరతులకు ఒప్పుకునేట్లు చేశారు. రాజు లడక్ లో భాగమైన స్పితీని వదులుకున్నాడు. కాని వెంటనే అతను టిబెటన్ వాని నిజం ఆలోచిస్తే ఇండియా పైన దండయాత్రలు జయప్రదంగా సాగింది వాయువ్య దిశనించేగానీ ఉత్తర దిశ నుంచి కాదు. మహమ్మదు ఘోరీ 12 వ శతాబ్ది చివరిపాదంలో సాగించిన దండయాత్రతో ముస్లిముల ఆక్రమణ ప్రారంభమయింది. ఆ తరువాత అయిదు శతాబ్దాల పాటు అనేక మంది ముస్లిం రాజులు హిమాలయాల వరకు తమ సార్వభౌమత్వాన్ని వ్యాపింపజేసుకున్నారు. నిజానికి భారతదేశం ఉత్తర సరిహద్దు ప్రాముఖ్యం నానాటికీ క్షీణించిపోతోన్నది. వాయు వ్యతిక్కునే దృష్టి కేంద్రీకృతమైంది ఇద్దరు ముస్లిం రాజులూ. చక్రవర్తులూ టిబెట్టును జయించి తమ రాజ్యాన్ని హిమాలయాలకావల కూడా విస్తరింపజేసుకోటానికి ప్రయత్నించారు. 1205 లో మహమ్మద్ బిన్ బాతియార్ పెద్ద సైన్యాన్ని వెంటబెట్టుకుని అస్సాం గుండా టిబెట్ లోకి ప్రవేశించారు. అతడు కొంత దూరం పురోగమించి వెనుదిరిగి పోవలసివచ్చింది. తిరిగి పోతూండగా కామరూప చక్రవర్తి అతన సైన్యాన్ని చికాకు పరచి చెల్లాచెదరు చేశాడు. 1225 లో మహమ్మద్ తుగ్లక్ మరో సైన్యాన్ని పంపించాడు కాని, అదిహిమాలయ పర్వత కనుమల లోనేనామరూపాలు లేకుండా నాశనమైపోయింది. ఈరెండుదండయాత్రలూ యిలా విపరీతంగా పరిణమించడంతో భారతీయ చక్రవర్తులు తమ రాజ్య విస్తరణ కాంక్షను హిమాలయాలకే పరిమితం చేసుకున్నారు. మొగలుల దృష్టిలో ఈ పర్వతాలు భగవంతుడేర్పరచిన సహజ సరిహద్దులు. ఈ సరిహద్దులను జాగ్రత్తగా కాపాడుకుంటూ ఉండాలే గాని వాటిని దాటుకూడదు కాని మొగలులు ఆ పర్వతాల అంచు వరకూ తమ రాజ్యాన్ని విస్తరింప చేసుకున్నారు. బాబరు కాలంలో అతని సామ్రాజ్యం సుప్రతిష్ఠితం కాలేదు. హుమయూన్ తన సింహాసనాన్ని కొంత కాలం పాటు పోగొట్టుకో వలసి వచ్చింది. అతని రాజ్యం కూడా దుర్భలంగా ఉండేది. కాని 1576 నాటికి అక్బరే ఈ హిమాలయ ప్రాంతాలలో తన అధికారాన్ని స్థిరపరచుకో గలిగాడు. 1666 లో ఇండియాను సందర్శించిన ఫ్రెంచి యాత్రికుడు థెవెనో వ్రాసిన దానిని బట్టి "ఆయుధ్" లేక 'హౌద్' అనే రాష్ట్రంలో ఈ చక్రవర్తికి చెందిన ఉత్తర ప్రాంతాలన్నీ చేరి ఉండేవని తెలుస్తున్నది. 'ఆయుధ్' లేక' హౌద్' అనేవి హిమవత్ అనే పదానికి సంకరమైన పర్యాయ పదాలని కన్నింఘామ్ అభిప్రాయం. హిమవత్ను గ్రీకులు ఎముడోస్ అనీ, హిమోన్ అనీపిలిచేవారు. కన్నింఘామ్ అభిప్రాయమే సరియైనదని తోస్తున్నది. 'ఆయుధ్' 'హౌద్' అయి ఉండటానికి వీలులేదు. ఎందు కంటే 'ఆయుధ్' లో ఉన్నట్లు థెవెనో పేర్కొన్న కొన్ని ప్రాంతాలుహౌద్ లో లేవు. ఒక వేళ ఆయుధ్ హౌదేఅనుకున్నా మొగల్ సామ్రాజ్యం హిమాలయాల వరకూ విస్తరించి ఉండేదనే సిద్ధాంతానికి దానివల్ల భంగం కలగదు. ఎయినీ అక్బరీలో హౌథ్ రాష్ట్రం ఉత్తర సరిహద్దు హిమాలయ పర్వతాలే అని పేర్కొనబడింది. హిమాలయ సరిహద్దు వెంటఉన్న కొండజాతుల నాయకులను అదుపులో ఉంచి వారివద్దనుంచి కప్పం వసూలు చేయటానికి ఫౌజుదారులనే సైనికాధికారులని సరిహద్దు ప్రాంతాలలో ఉంచేవారు.

ఉత్తర సరిహద్దుకు ఆ కొసన ఉన్న కాశ్మీరూ, ఈ కొసన ఉన్న అస్సాం ఈ కాలంలో చాలా అల్లకల్లోలంగా ఉండేవి. అవి రెండూ ఇండియాలో అంతర్భూతమైనవే. ఈ రెండు ప్రాంతాల మధ్య సంబంధబాంధవ్యాలు ఉండేవి. 12వ శతాబ్దినాటి రాజతరంగిణి అనే కాశ్మీరు చరిత్ర లో సంధిమల్ లలితాదిత్యముక్తాపీడా, కామరూపని సందర్శించి నట్లు ఉంది. కాని ముస్లిం పరిపాలకులు ఉత్తర భారతంలోని మిగతా ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోగలిగినంత తేలికగా ఈ రెండు ప్రాంతాలను అంకెకు తెచ్చుకోలేక పోయారు. 1586 లో అక్బరు కాశ్మీరును తన రాజ్యంలో కలుపుకున్నాడు. కాని లడక్ స్వాతంత్ర్యంగా ఉండిపోయింది. 1640 లో లడక్ టిబెట్ తో పోరాడి కైలాస పర్వతం మానసరోవరంతో సహా గౌరీ ఖోరసు (వెనుకటి టిబెట్) ప్రాంతాన్ని యావత్తూ స్వాధీనపర్చుకుంది. కాని కొన్ని యేళ్ళ తర్వాత సంభవించిన యుద్ధంలో ఫలితం వ్యతిరేకమయింది. 1684 లో లడక్ మొగల్ సార్వభౌమత్వాన్ని శిరసావహించి వారి సైనిక సహాయాన్ని అర్థించింది. ఔరంగజేబు చక్రవర్తి సైన్యాన్ని పంపించి టిబెటన్ లను గెంటివేయించాడు. కాని మొగలు సైన్యం తిరోగమించగానే టిబెటన్ లు తిరిగివచ్చి రాజు డెలెగ్

పరిశ్రమలపై ప్రభుత్వ యాజమాన్యం

లేబర్ పార్టీ వైఖరిపై గెయిట్‌స్కెల్ వివరణ

లాంక్ షైర్, నవంబర్ 28

ప్రభుత్వ యాజమాన్యానికి సంబంధించిన తన విధానాలను వర్జించాలన్న యోచన తమ పక్షానికి లేదనీ, వీలయినంతవరకు, ప్రభుత్వ రంగపు ప్రస్తుత పరిమితులను శాశ్వతంగా అంగీకరించాలనీ బ్రిటిష్ కార్మిక పక్షనాయకుడు హ్యూ గెయిట్‌స్కెల్ కార్మిక పక్ష ప్రతినిధుల సమావేశంలో అన్నారు

కార్మిక పక్షం ఎన్నికలలో ఓడిపోవడానికి గల కారణాలను గురించి దర్శ జరపడానికి ఏర్పాటైన కార్మిక పక్షనాయకుల సమావేశంలో గెయిట్‌స్కెల్ నేడు మాట్లాడారు. పార్లమెంట్ సభ్యులు, పార్టీ ముఖ్యులతో సహా ఈ సమావేశానికి సుమారు 3 వేల మంది హాజరైనారు.

పరిశ్రమలపై ప్రభుత్వ యాజమాన్యం తమ విధానపు చరమ లక్ష్యం మాత్రం కాదనీ, పూర్తి ఉద్యోగావకాశాలు, అధికోత్పత్తి, ఆర్థిక సమానత్వం మొదలైన వాటిని సాధించడానికి మాత్రమేననీ ఆయన అన్నారు.

ప్రస్తుతం ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న కొన్ని పరిశ్రమలపై ప్రజలకు అనుత్పత్తి కలగడం, కార్మిక పక్ష భవిష్యత్తులో అవలంబించబోయే జాతీయీకరణ విధానాన్ని గురించిన అస్పష్టత పార్టీ ఓటమికి కొంత వరకు కారణమయ్యాయని ఆయన అన్నారు.

దేవర కొండలో జేబు దొంగలు

దేవరకొండ, నవంబర్ 30

దేవరకొండలో సుమారు ఒక నెల రోజులనుంచి అంగడి, బజారు, ప్రభుత్వ ఆఫీసుల దగ్గర జేబు దొంగతనాలలో సుమారు 2000/- రూపాయలు ప్రయాణీకుల వద్ద పోయినట్టు తెలిసింది.

నగరంలో నేడు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్‌లో సాయంత్రం 5-30 గంటలకు 'ప్లానింగ్ ప్రజాస్వామికం' అనే విషయమై శ్రీ ఫిరోజ్ జె ప్రోఫా ఉపన్యసిస్తారు.

అఖరి 9 వ వారం!

శాంతా రామ్ వారి

Hs Rajkamal

నవరంగ్

సంధ్య, మహీపాల్, ఆగా

ప్రభాత్

హైదరాబాద్

ఆటల సమయాలు

6-15, 9-30

—అలంకార్ రిలీజ్—

[Nima]

రాజధాని వార్తలు

డిసెంబర్ 8,9,10 తేదీలలో హైద్రాబాద్‌లో స్వతంత్ర పార్టీ జాతీయ కార్యవర్గం, జనరల్ కౌన్సిల్ సమావేశాలు జరుగుతాయి. సభలకు సంబంధించినపర్యాట్లు పరిశీలించేందుకు కేంద్ర కమిటీ కార్యదర్శి శ్రీ కృష్ణస్వామి వచ్చారు.

పార్టీ సభల సందర్భంగా డిసెంబర్ 10వ తేదీ సాయంత్రం రాజాజీ బహిరంగ సభలో ఉపన్యసిస్తారు.

* * *

గురజాడ వర్ధంతి సభ, సికింద్రాబాద్ రాంగోపాల్‌పేటలోని బూరుగు మహాదేవులులో సాయంకాలం 6 30 గంటలకు జరుగును సికింద్రాబాద్ మేయర్ శ్రీ పర్నం సత్యనారాయణ గుప్త అధ్యక్షత వహిస్తారు. శ్రీయుతులు దేవులపల్లి కృష్ణశాస్త్రి, శ్రీనివాస చక్రవర్తి, శ్రీమతి నాయని కృష్ణకుమారి తదితరులు ప్రముఖులు ఉపన్యసిస్తారు.

బొంబాయి విభజన సమస్య

నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేయాలని శ్రీ గోరే సూచన

అహమ్మదాబాద్, నవంబర్ 29

త్వరలో నిర్మింపబడనున్న మహా గుజరాత్ మహారాష్ట్రల మధ్య ఉత్పన్నమయే సరిహద్దు సమస్యలనూ, ఆర్థిక సమస్యలనూ పరిశీలించడానికి ఒక నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలని ప్రజాసోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. జి. గోరే నేడిక్కడ విలేఖరుల సమావేశంలో సూచించారు.

గుజరాత్ రాష్ట్రానికి రాగల బడ్జెట్ లోటును పరిశీలించి నిర్ణయించాలనీ, ఆలోటును మహారాష్ట్ర భర్తీచేయలేకపోతే ఏ మార్గాలను అనుసరించాలన్న విషయాన్ని కూడా నిర్ణయించాలనీ ఆయన అన్నారు

సరిహద్దు విషయాలలో కూడా కొన్ని ప్రాతిపదిక సూత్రాలను రూపొందించి ఉభయ పక్షాలూ ఆసూత్రాలకు కట్టుబడి ఉండేలా చేయాలని ఆయన అన్నారు.

సంయుక్త మహారాష్ట్రం అవతరించడంతో సంయుక్త మహారాష్ట్ర సమితి లక్ష్యం సిద్ధిస్తుంది గనుక ఆ సమితిని కొనసాగించవలసిన అవసరంలేదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ఫల పరిశ్రమ

హైద్రాబాద్, నవంబర్ 29

కడప జిల్లా కోడూరులో ప్రాంతీయ ఫల పరిశోధనా కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం లక్ష రూపాయలు మంజూరు చేసింది. పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో కొత్తరకం అరటితోటల పెంపకానికి ప్రతిపాదనలు జరిగాయి.

హైద్రాబాద్‌లో ద్రాక్షతోటల విషయమై పరిశోధనలు జరుగుతున్నాయి. సంగారెడ్డిలో, మామిడితోటల కాపు పెంచే విషయమై పరిశోధనలు జరుగుతున్నాయి.

వాషింగ్టన్, నవంబర్ 29

గత జూన్ నెలతో అంతమైన సంవత్సరంలో అమెరికా విదేశాలకు 4571 మిలియన్ డాలర్ల ఆర్థిక సహాయం చేసినది.

7 వ సంయుక్త వారం!

సాహితీ ఆర్ట్ వారి

బండ రాముడు

చిత్ర సికిందరాబాద్ జి. ఆర్. టాకీస్ హనుమకొండ

తర్వాత చిత్రం 3-12-59 నుంచి 4-12-59 నుంచి

సెలెక్ట్ రీగల్ ప్రభాత్ భారత్

బొలారం ఖైరతాబాద్ నిజామాబాద్ మహబూబ్‌నగర్

(Nima) — పూర్ణా రిలీజ్ —

16 వ సంయుక్త వారం!

శ్రీ వెంకట రమణా ఫిల్మ్స్ వారి

బాల నాగమ్మ

అంజలి, ఎస్. టి. రామారావు, గుమ్మడి, రంగారావు, రేలంగి

రీగల్ రమేష్ శ్రీకృష్ణా

హైదరాబాద్ నిజామాబాద్ సూర్యాపేట

[Nima] — శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్ —

మాజీ సైనికులు, వారి కుటుంబాల సహాయార్థం

పతాక దినం నాడు

(డిశంబరు 7)

ఇతోధికంగా విరాళాలు ఇవ్వండి

నిన్నటి

నవంబర్ 6 వ తేదీని ఆల్ ఇండియా ఫైన్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ గ్యాలరీలో అమెరికన్ పెయింటర్ రుడాల్ఫ్ ఎమ్. రే చిత్రాలను ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఆవిష్కరించారు. వాటిని శ్లాఘించిన ఉపరాష్ట్రపతికి ఆధ్యాత్మిక భావాలను కలిగించే తన పెయింటింగ్‌లను గురించి వివరీకరిస్తున్న చిత్రకారుడు రే. ఎడమప్రక్క శ్రీమతి రే.

తృతీయ ప్రణాళికలో యువ జన సంక్షేమ కార్యక్రమాలు

త్వరలో ప్లానింగ్ కమిషన్‌కు పథకం సమర్పణ

అలహాబాద్, నవంబర్ 29

మూడవ ప్రణాళికా కాలంలో యువజన సంక్షేమానికి గాను అఖిల భారత యువజన కాంగ్రెస్ జాతీయ మండలి 25 కోట్ల రూపాయలు ఖర్చు కాగల ఒక ముసాయిదా పథకాన్ని రూపొందించినది.

జాతీయ మండలి నియమించిన ఐదుగురు సభ్యుల ఉప సంఘం పథకాన్ని రూపొందించినది. పథకాన్ని త్వరలో ప్లానింగ్ కమిషన్‌కు సమర్పిస్తారు.

నివేదికలో దిగువ సమస్యలను గూర్చి ప్రస్తావించారు.

1. ఏటా 900 రూపాయలకు తక్కువ ఆదాయం వచ్చే పాలి పిల్లలకు కల్పించే ఉచిత విద్యా సౌకర్యాన్ని అన్ని రాష్ట్రాలు విస్తరింప చేయాలి.

2 ప్రణాళికలో అవసరాలకు తగినట్టు సాంకేతిక విద్యను అభ్యసించ వలసిన విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది.

3. ప్రస్తుత పరీక్షా విధానాన్ని సంస్కరించడం అవసరం.

పాఠశాలల్లోనూ, కళాశాలలలోనూ నిర్బంధ సాంఘిక సేవను ప్రవేశ పెట్టడం అవసరం.

షాన్ తిరుగుబాటు దార్లపై బర్మా సైన్యాల దాడి

రంగూన్, నవంబర్ 29

దక్షిణ సెన్వి రాష్ట్రంలో మాంగ్యా ప్రాంతం పరిసరాలలో షాన్ తిరుగుబాటుదార్లపై బర్మా సైనిక దళాలు నేడు దాడి చేసాయి.

తిరుగుబాటు దళాల శిబిరాలన్నీ ధ్వంసం చేయబడ్డాయి.

షాన్ రాష్ట్ర రాజధాని నగరమైన మాన్యాంకు 20 మైళ్ళ దూరంలోని పవర్ స్టేషన్ పై తిరుగుబాటుదార్లుదాడి జరిపిన తర్వాత బర్మీస్ సైనిక, పదాతి దళాలు కలసి తిరుగుబాటుదార్ల శిబిరాలపై దాడులు జరిపారు

ముద్రణ పుస్తక ప్రచురణ పోటీలు

75మందికి నేడే రాష్ట్రపతిచే బహుమతుల ప్రదానం

న్యూఢిల్లీ, నవంబర్ 30

కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వంలోని అడ్వర్టయిజ్‌మెంట్ దృశ్య ప్రచార విభాగం వారి అధ్వర్యాన ప్రింటింగ్, పుస్తకాల ప్రచురణకు సంబంధించిన ఐదవ పోటీలో గెలుపొందిన వారికి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ మంగళవారం (డిసెంబర్ 1) బహుమతులు పంచిపెడతారు

ప్రింటింగ్, పుస్తక ప్రచురణకు సంబంధించి 25 రకముల పోటీలు నిర్వహింప బడినాయి. ఒక్కొక్క రకంలో మూడు బహుమతులుంటాయి. ప్రథమ, ద్వితీయ బహుమతులు 'తామ్రఫలకం' పై చిత్రితం కాగా, తృతీయ బహుమతి యోగ్యతా పత్రం రూపంలో ఉంటుంది.

దేశం మొత్తం మీద 500 మంది ఈయేటి పోటీలలో ఎంట్రీలు పంపారు.

పంచట్ ఆనకట్ట

న్యూఢిల్లీ, నవంబర్ 29

దామోదర నదిపై నిర్మించిన ఆనకట్ట లన్నిటిలోకి పెద్దదైన పంచట్ ఆనకట్టకు ప్రధాని నెహ్రూ ఈ నెల 6 వ తేదీన ప్రారంభోత్సవం చేయగలరని నేడిక్కడ ప్రకటించబడింది.

భారతదేశం ఉత్తర సరిహద్దు

(2 వ పేజీ తరువాయి)

ఉంటూవచ్చింది. 19వ శతాబ్దం ప్రారంభం నుంచి మాత్రమే అక్కడ టిబెట్ ప్రాబల్య ప్రభావాలు పెరుగుతూ వచ్చాయి. అకా కొండ జాతుల నాయకులకు 1844-62లో దుర్గా, అశ్వసెట్టి శాంతిని భంగం కల్పించమని బ్రిటిష్ వారు వారివద్ద మాట పుచ్చుకున్నారు. కానితరువాత 40సంవత్సరాల 1883లో వారు ఒక ఆటవీ శాఖ కార్యాలయంపై దాడి చేయగా వారి మీదికి బ్రిటిష్ వారు సైన్యాన్ని పంపారు. అయితే వారు 1888లో గాని లొంగిరాలేదు. నివరకు ఉభయపక్షాలమధ్యా ఒప్పందంకుదిరింది. రెండేళ్ళు మంచిగాఉంటే తిరిగి సైన్యాన్ని యివ్వటం మొదలు పెట్టామని బ్రిటిష్ వారు చెప్పారు. ఆ నాటి నుంచీ వారు శాంతికి భంగం కలగనివ్వలేదు. 1913-14 సంవత్సరంలో శీతాకాలంలో సెవిల్ యీ ప్రాంతానికి వెళ్ళినప్పుడు యిక్కడి రాజులు, ప్రజలు చాలా సామరస్యంగా ఉండడం గమనించాడు. ఆకాలంలో మనకు సత్సంబంధాలేర్పడ్డాయి. ఈ స్నేహం చిరస్థాయిగా ఉంటుందని ఆశిస్తున్నాను అని ఆయన అధికారులకు నివేదించాడు. కాని మొదటి నుంచీ కూడా ఘర్షణలు మాత్రం కొరకరాని కొయ్యలుగానే ఉంటూ వచ్చారు. హింసా చర్యలు విరమిస్తామని 1835 లోను, 1837 లోను, 1852 లోనూ వారు లోపాయి కారీగా ఒప్పుకున్నప్పటికీ మైదానాలలో నివసించే తమతోటి జాతీయులపై మాత్రం దాడులు సాగించడం వారు మానలేదు. 1874-75 లో బ్రిటిష్ వారు పర్వతాలలోకి సైన్యాలు పంపారు. ఆ తరువాత మళ్ళీ అల్లర్లు జరగలేదు కాని బ్రిటిష్ వారంటే దాడులకు విరోధం పోయిందన టానికి వీలులేదు. 1913 లో సెవిల్ యీ ప్రాంతాన్ని సందర్శించినప్పుడు దాడులు చాలా వైరస్యం ప్రదర్శించారు. ఒక సందర్భంలో ఆయన కాల్పులు కూడా జరపవలసి వచ్చింది కూడా.

మిరీలకూ, అబోర్ లకూ చాలా సన్నిహిత సంబంధాలు ఉండేవి. బ్రిటిష్ వారు మొదట్లో వారితో నెయ్యం నెరుపుతూ ఉండేవారు. కాని 1848లో ఉభయుల మధ్యా సంఘర్షణ జరిగింది. తరువాత 10 ఏళ్ళకు పెద్ద ఎత్తున దాడిజరిగింది. పర్వతాల్లోకి పంపిన ఒక బ్రిటిష్ సైన్యాన్ని వారు గంటకొట్టి వేశారు. ఆ మరు సంవత్సరం మరో సైన్యం దండెత్తి వెళ్లి అబోరులను పాదాక్రాంతం చేసుకుంది బ్రిటిష్ వారు అబోర్ జాతికి చెందిన వివిధ వర్గాలతో 1862 నవంబర్ 1863 జనవరి మధ్య కాలంలో మూడు సంధులూ, 1866 లో ఒక సంధి కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందాల ప్రకారం బ్రిటిష్ వారు అబోర్లకు స్టయిఫెండ్లు నగదు రూపంలో కాక వస్తు రూపేణా యిస్తూఉండే వారు. బ్రిటిష్ వారు అబోర్ల పరిపాలనా విధానం ప్రజాస్వామిక మైనదని పరోక్షంగా గుర్తించినట్లు అయింది. 1893 లో అబోర్ లు ఒక చౌకీమీద దాడి చేశారు. వెంటనే బ్రిటిష్ వారు ఒక సైన్యాన్ని పంపారు కాని ఆ దండయాత్ర ఫలించ లేదు. అబోర్ లను బ్రిటిష్ వారు చివరి దాకా లొంగ దీసుకోలేక పోయారు. 1911 మార్చిలో ఒక సహాయ రాజకీయాధికారి ఈ ప్రాంతంలోకి వెళ్ళితే అబోర్లు అతనిని రూనీ చేశారు. ఆ అబోర్లను శిక్షించి వారి వద్ద నుంచి నష్టపరిహారం రాబట్టటానికి మళ్ళీ ఒక సైన్యాన్ని పంపారు. ఆ సందర్భంలోనే టిబెట్‌తో సరిహద్దులు తేల్చుకోటానికి ప్రయత్నాలు జరిగాయి.

ఇక పోతే భారత దేశం ఈశాన్య ప్రాంతంలో మిష్మీ కొండ జాతులు నివసిస్తూ ఉండేవారు. బ్రిటిష్ వారు వారితో ఒప్పందాలేవీ చేసుకోలేదు. ఈ కొండ జాతులవారు అనేకసార్లుదాళ్ళు జరిపినప్పటికీ బ్రిటిష్ వారు అవసరమైనప్పుడు దిగ్బంధం చేయడం మినహాగా తీవ్రమైన చర్యలేవీ తీసుకోలేదు 1899 లో ఒక సైన్యాన్ని పంపారు గాని ప్రయోజనం లేక పోయింది. 1910లో సైనికులు టిబెట్‌లో రీమాను ఆక్రమించుకుని మిష్మీ ప్రాంతంలో డ్రైలైలోయలో ప్రవేశించారనీ, మెల్‌ల్రీ వద్ద తమ తెండాలను వేశారనీ తెలిసింది అస్సాం ప్రభుత్వం మిష్మీ ప్రాంతాన్ని బ్రిటిష్ వారు తమ అధీనంలోకి తెచ్చుకోవాలని సిఫార్సు చేసింది. 1911లో ఒక సౌహార్ద ప్రతినిధి వర్గాన్ని పంపారు. వారోం పరిసరాలలో టిబెటన్ వాడలు, టిబెటన్ ప్రభావము గోచరించి నందున రోడ్లను వేసి బ్రిటిష్ పరిపాలనా వ్యవస్థను ప్రవేశ పెట్టారు.

అస్సాంలోని ప్రాంతాలన్నింటినీ స్వాధీన పర్చుకోడానికి బ్రిటిష్ వారికి రమారమి 75 సంవత్సరాలు పట్టిందన్న మాట. అస్సాం ఉత్తర ప్రాంతంలో 1912-13 నాటికి బ్రిటిష్ పరిపాలనను కొంత వరకు ప్రవేశ పెట్టడం జరిగింది. ఫారియా, బాలిమా సరిహద్దు ప్రాంతాలనే పేరుతో రెండు ప్రత్యేక మండలాలు కూడా ఏర్పాటు చేశారు అస్సాం, టిబెట్ సరిహద్దును ఖచ్చితంగా నిర్ణయించ డానికి వీలుగా తగినంత సమాచారాన్ని కూడా సేకరించారు కొండ జాతి ప్రాంతాల్లో బ్రిటిష్ పరిపాలకులు రకరకాల సమస్యలను ఎదుర్కొ వలసి వచ్చినప్పటికీ మామూలుగా వారికి టిబెటన్ల ప్రభావం గాని, పలుకుబడి గాని అక్కడ కనిపించ లేదు.

అతి ప్రాచీన కాలం నుంచీ ఆధునిక కాలం వరకూ యీ సరిహద్దు చరిత్ర సంతా సమీక్షిస్తే భారత దేశం ఉత్తర సరిహద్దు ఆ కొనమండి యీ కొన వరకు సంప్రదాయ సిద్ధంగా, చారిత్రకంగా స్థిరపడినదేనని తేల్తుంది. ప్రస్తుతంలోని ఏ దేశం సరిహద్దులూ యింత దీర్ఘ కాలికంగా, అసూత్రనంగా, సంప్రదాయ సిద్ధంగా రూఢమైనవనీ చెప్పవచ్చును.

విదేశాలకు అమెరికా ఆర్థిక సహాయం

తగ్గింపుకు ఐసెన్‌హోవర్ విముఖత

వాషింగ్టన్, నవంబర్ 29

విదేశాలకు అమెరికా చేసే సైనిక, ఆర్థిక సహాయ కార్యక్రమాల వ్యయాన్ని తగ్గించాలన్న వారి సూచనలకు ఐసెన్‌హోవర్ విముఖుడుగా ఉన్నట్లు తెలుస్తున్నది.

విదేశాలకు సహాయం చేయడానికి గత సంవత్సరం కేటాయించిన మొత్తం కంటె అధిక మొత్తాన్ని ఈపుడు మంజూరు చేయాలన్న సెనేట్ శాఖ వాదాన్ని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ బడ్జెట్ చర్చలలో సమర్థించినట్లు అధికారులు వెల్లడించారు.

వచ్చే జూలై నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరంలో సహాయ కార్యక్రమాలకు మొత్తం 400 కోట్ల డాలర్లు కేటాయించ మని ఆయన కాంగ్రెస్‌ను అభ్యర్థించగలరని తెలుస్తున్నది. అందులో సగం మొత్తం సైనిక కార్యక్రమాలకూ, మిగిలిన సగం ఆర్థిక సహాయ కార్యక్రమాలకూ ఉద్దేశించ బడింది.

ఈమొత్తం గతసంవత్సరం కాంగ్రెస్ ఈ కార్యక్రమాలకు మంజూరు చేసిన దానికంటె కొద్దిగా ఎక్కువ.

చైనా దురాక్రమణ ధోరణి ప్రమాదకరం

మలయా విదేశాంగ మంత్రి హెచ్చరిక

కౌలాలంపూర్, నవంబర్ 29

టిబెట్‌లో ప్రారంభమైన కమ్యూనిస్టు చైనా దురాక్రమణను కొనసాగనిస్తే ముందుగా మలయాను చైనా కబళించగలదని మలయా విదేశాంగ మంత్రి డాక్టర్ ఇస్మాయిల్ బిన్ డాటో అబ్దుల్ రహమాన్ ఇక్కడ హెచ్చరించారు.

టిబెట్ల స్వయం నిర్ణయాధికారం సాధించటానికి కృషి చేసే ఒక కార్యాచరణ సంఘం సమావేశంలో ఆయన పై విధంగా అన్నారు.

టిబెట్ సమస్య ఇక రాజకీయమైనది కాదనీ, మానవత్వానికి సంబంధించినదనీ ఆయన అన్నారు.

పాకిస్తాన్ నుంచి ఇండియాకు జనుము ఎగుమతి

వచ్చే నెలలో సమాలోచనలు

న్యూఢిల్లీ, నవంబర్ 29

పాకిస్తాన్ నుంచి అధికంగా జనుమును ఇండియా ఖరీదు చేసే విషయాన్ని గురించి చర్చలు జరపడానికి వచ్చే నెల మధ్య భాగంలో పాకిస్తాన్ రాయబార వర్గం ఒకటి ఇండియాకు రానున్నది.

జనుము ఉత్పత్తి విషయంలో ఉభయ దేశాలూ ఒక సమన్వయ విధానాన్ని అనుసరించాలనీ, పాకిస్తాన్ నుంచి అధికంగా జనుమును భారత దేశం ఖరీదు చేయాలనీ పాకిస్తాన్ సూచించినట్లు తెలుస్తున్నది. పాకిస్తాన్ నుంచి జనుము ఖరీదుచేస్తే ఇండియా తన జనుము పండే భూములను ఆహారపు పంటలకు విని యోగించుకొన వచ్చునని పాకిస్తాన్ సూచించినట్లు కూడా తెలుస్తున్నది.

ఇండొనీషియాలో దారుల్ ఇస్లామ్ దౌర్జన్య చర్యలు

121 మంది వధ: 65 మందికి గాయాలు

జకార్తా, నవంబర్ 29

పశ్చిమ జావా ప్రాంతంలోని ఒక గ్రామంపై దారుల్ ఇస్లామ్ దౌర్జన్యవాదులు దాడి జరిపి 121 మందిని క్రూరంగా హత్యచేసినట్లు నేడిక్కడికి అందిన వార్తల వల్ల తెలుస్తున్నది.

ఈ దాడిలో 65 మంది గాయపడ్డారు. పశ్చిమ జావా కొండ ప్రాంతాలలోని ఈ సంస్థ రహస్య స్థావరాలపై ప్రభుత్వ వైమానిక దళం బాంబులను వేసి 41 రహస్య స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ కార్యక్రమంలో దారుల్ ఇస్లామ్ సభ్యులు ఎంత మంది మరణించారో వెల్లడించడానికి వైమానిక దళాధికారులు సమ్మతించలేదు.

తిలిబుగెల్ అనే ఈ గ్రామంపై దాడి చేసిన దౌర్జన్యవాదులలో పిల్లలు, స్త్రీలతో సహా మొత్తం 4.. వందల మంది ఉన్నారని పత్రికలు వెల్లడించాయి. ఈ దౌర్జన్యవాదులు 121 మందిని క్రూరంగా హత్య చేసి, 400 ఇళ్ళను దగ్ధం చేసినట్లు తెలుస్తున్నది. ఇండొనీషియాను ముస్లిం రిపబ్లిక్ గా ఉండాలని ఈ సంస్థ నాయకుల అభిప్రాయం.

అమృతసర్, నవంబర్ 29

గురుద్వారా ఎన్నికలలో అకాలీ అభ్యర్థులు ఎన్నికైతే అది ప్రత్యేక పంజాబీ రాష్ట్రం సిద్ధాంతానికి నాందీ కాగలదని మాస్టర్ తారాసింగ్ ఇక్కడ అన్నారు.

టెండరు ప్రకటన

ఈ క్రింద పేర్కొనబడిన పనికిగాను నమోదైనట్టి పబ్లిక్ వర్క్స్ శాఖ యొక్క కంట్రాక్టర్ల నుంచీ, ప్రసిద్ధ సంస్థలనుంచీ సీలు వేసిన టెండర్లుకావలెను

క్రమ సంఖ్య	పని పేరు	చలాను రూపంలో మాత్రమే ఇవ్వవలసిన బయానా ధనం	పని పూర్తి కావలసిన గడువు	టెండరు పత్రాల ఖరీదు
1.	హైద్రాబాదు, సైఫాబాదులో బాండ్‌లైన్స్ వద్ద 5 సర్కిల్ ఇన స్పెక్టర్ల ఇండ్లను (ఒక అంతస్తుని), 3 సబ్ ఇనస్పెక్టర్ల (ఇంట ఇండ్లు) ఇండ్లను-రెండంతస్తులవి-నిర్మించుట.	రూ. 4,140	7 నెలలు	రూ. 18-26

కంట్రాక్టు మొత్తం సుమారుగా రూ. 1,64,820-00

టెండర్లు 9-12-59 తేదీ సాయంత్రం 3-30 గంటలవరకు స్వీకరించబడి అదే రోజు సా. 4 గంటలకు తెరువ బడతాయి. రేట్ల పట్టిక, స్పెసిఫికేషన్లు మొదలైనవాటితో సహా టెండరు ఫారములు 2-12-1959 తేదీ నుంచి 7-12-59 తేదీ వరకు పని రోజులలో ఆఫీసు వేళలలో పైన పేర్కొన్న ఖరీదుకు విక్రయించబడతాయి. తమ ఆదాయం పన్ను, అమ్మకం పన్ను క్లియరెన్సు సర్టిఫికెట్లు పొందినట్టి కంట్రాక్టర్లు మాత్రమే యీ పనికి టెండర్లు పంపుటకు అర్హులు. పని ఎం.డి.ఎస్.ఎస్. నమునరించి జరుగవలెను. బాండు పైసంతకం చేసిన తేదీ లగాయతు ఏడు నెలల లోపుగా పని పూర్తి చేయబడవలెను. (మార్గాటు తేదీనే ఒప్పందం బాండు తేదీగా గుర్తించవలెను.)

(సం) టి. వీర్నాథ్‌రాయ్,

సూపరింటెండింగు ఇంజనీరు, వ. వ. శాఖ,

హెడ్ క్వార్టర్స్ సర్కిల్.

నేడే చూడండి! నేడే చూడండి!!

సంగీతా వారి

ఇంటి గుట్టు

నటీనటులు: ఎన్. టి. రామారావు, సావిత్రి, రేలంగి, రాజసులోచన, గుమ్మడి, సూర్యకాంతం, ఆర్. నాగేశ్వరరావు, పుష్పవల్లి.

దర్శకత్వం: నిర్మాత: సంగీతం:

వేదాంతం రాఘవయ్య శాస్త్రి ఆకెళ్ళ ఎం. ఎస్. ప్రకాష్

రాజేశ్వర్ సికిందరాబాద్

(Trupix) —చక్రియారిలీజ్—

విజయవంతమైన 4వ సంయుక్త వారం!

శ్రీ సారథి స్టూడియోస్ వారి

భాగ్యదేవత

దర్శకుడు: తాపీ చాణక్య

నటీనటులు: సావిత్రి, రాజసులోచన, సూర్యకాంతం, జగ్గయ్య, రేలంగి, బాలయ్య.

దీపక్ హైదరాబాద్ ప్యారడైజ్ సికిందరాబాద్

ఆటల సమయాలు: 6—00, 9—30

(Trupix) శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్-వరంగల్ — నవయుగ రిలీజ్ —

తేదీకై నిరీక్షించండి!

తర్వాత చిత్రం

చిత్రా టాకీస్ - సికిందరాబాద్

భాస్కర్ ప్రొడక్షన్స్ వారి

మనోరమ

కృష్ణకుమారి, బాలయ్య, రమణారెడ్డి, సూర్యకాంతం, ఆదోనిలక్ష్మి

10 వ సంయుక్త వారం!

నోబుల్ టాకీస్ - మల్లేపల్లి

ఇంకా: భారత్ - మహబూబ్‌నగర్



అమెరికన్ అధికారులే చైనీస్ ఉద్యోగిని అపహరించారట

బొంబాయిలో సంఘటనపై చైనా విదేశాంగ శాఖ ప్రకటన

పెకింగ్, నవంబర్ 29

బొంబాయిలో చైనీస్ కాన్సులేట్‌కు చెందిన ఒక వ్యక్తిని అమెరికన్ కాన్సులేట్ అధికారులు అపహరించారనీ, బల ప్రయోగం ద్వారా వాంఙ్మూలాలు సేకరించినట్టు చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ నేటి రాత్రి ఆరోపించినది.

చైనీస్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటన ప్రతులను విలేఖరులకు అందజేసారు గత శుక్రవారంనాడు అమెరికా విదేశాంగ శాఖ బొంబాయి సంఘటనను గూర్చి నిజానిజాలను తారుమారు చేసినదని ప్రకటనలో ఆరోపించారు.

అమెరికన్ కాన్సులేట్ అధికారులు అపహరించినట్టు చైనీస్ ఆరోపించిన వ్యక్తి పేరు చాంగ్-చీన్-యు.

చీన్-యు ఇష్టానికి వ్యతిరేకంగా అమెరికన్ అధికారులు వాంఙ్మూలాలపై బలవంతంగా సంతకాలు పెట్టించారనీ, మర్నాడు చీన్-యు అమెరికన్ల నిర్బంధం నుంచి తప్పించుకుని వెళ్ళాడనీ ప్రకటనలో పేర్కొన్నారు.

చైనా విదేశాంగ శాఖ సంఘటనను గూర్చి ఇలా వివరించినది:

"బొంబాయిలోని చైనీస్ కాన్సులేట్ కార్యాలయోద్యోగి చాంగ్ చీన్-యు అనే వ్యక్తిని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయాధికారులు ఈ నెల 26 వ తేదీన సుమారు 11 గంటలకు అపహరించారు. బొంబాయి బీచ్‌లోని వారి కార్యాలయంలోనే చైనీస్ ఉద్యోగిని సుమారు 20 గంటల పేపు నిర్బంధంలో ఉంచారు.

"నిర్బంధంలో ఉండగా బెదిరించి, దౌర్జన్య చర్యలద్వారా చీన్-యు నుంచి ఒక వాంఙ్మూలాన్ని సేకరించారు. 27వ తేదీ ఉదయం 7 గంటలకు అమెరికన్ అధికారులు చీన్-యు ను కారులో చైనీస్ కాన్సులేట్ కార్యాలయం ముందునుంచి తీసుకుని వెడుతుండగా, చీన్-యు ఎలాగో తప్పించుకుని చైనీస్ కాన్సులేట్‌లోకి పరుగెత్తాడు. అతనివెంటఉన్న అమెరికన్ అధికారి కత్తిపట్టుకుని వెంటతరిమాడు. ఇంతలో చైనీస్ కాన్సులేట్ అధికారులు అమెరికన్ అధికారిని అటకాయించి ఇండియన్ పోలీసులకు టెలిఫోన్ ద్వారా ఈ ఉదంతాన్ని తెలియజేసారు."

హయత్ నగర్ సమితి ఉపాధ్యాయ సంఘం

హైద్రాబాద్, నవంబర్ 30

గోషామహల్ కేంద్ర ప్రాథమిక పాఠశాలలో హయాత్‌నగర్ సమితి ఉపాధ్యాయ సంఘ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి హైద్రాబాద్ జిల్లా ఉపాధ్యాయ- సంఘాధ్యక్షులు శ్రీ పి. వి. రామకృష్ణారావు అధ్యక్షత వహించారు.

హయత్‌నగర్ సమితి ఉపాధ్యాయ సంఘ కౌన్సిలుకు శ్రీ ఎస్. రామయ్య అధ్యక్షులుగ, శ్రీ సి. హెచ్. జార్జి ఉపాధ్యక్షులుగ, శ్రీ బి. రాజగోపాల్ కార్యదర్శిగ, శ్రీ బి. రాములు సంయుక్త కార్యదర్శిగ, శ్రీ పి.మాధవ రెడ్డి ట్రెజరర్‌గా ఎన్నికయ్యారు.

జిల్లాలలో పనిచేస్తున్న నాన్ మెట్రిక్ ఉపాధ్యాయులను ఉన్నత పాఠశాలలు ఉన్న గ్రామాలకు బదిలీచేసి అట్టి వారికి మెట్రిక్ సాయంకాలపు తరగతులను ఆయా పాఠశాలల్లో విద్యాశాఖ వారే ఏర్పాటు చేయాలనీ, ఉత్తీర్ణులు కాని రెండు సంవత్సరముల బేసిక్ ట్రెయినింగ్ ఉపాధ్యాయులకు పరీక్షకు హాజరగుటకు ఇంకాఅవకాశాలుకల్గించాలనీ, హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరములకు సీనియారిటీని బట్టి ఉపాధ్యాయులను బదిలీ చేయాలనీ, ఇంట నగరాలలో గ్రామీణ వారిని నియమించరాదనీ, హైద్రాబాద్ జిల్లాలో శిక్షణ పొందని మిడిల్ ఉపాధ్యాయులందరికీ బషీరాబాదు, మేడ్చల్ బేసిక్ ట్రెయినింగ్ పాఠశాలలో వచ్చే సంవత్సరం ట్రెయినింగు పొందే అవకాశం కల్గించాలనీ కోరారు.

ఇవిగాక గ్రామాలలో పని చేసే ఉపాధ్యాయులందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వాలనీ లేదా ఇంటి అద్దె అలవెన్సు మంజూరు చేయాలనీ, తాలుకా, జిల్లా ఆసుపత్రులలో ఉపాధ్యాయులు, వారికుటుంబాల సౌకర్యార్థము ప్రత్యేక యేర్పాట్లు చేయ్యాలనీ, బేసిక్ ట్రెయినింగ్ పొందిన ఉపాధ్యాయుల అదనపు విస్తృత బాధ్యతల దృష్ట్యా, వృత్తి విద్యల అర్హతను సాంకేతముగ పరిగణించి ప్రభుత్వం "టెక్నికల్ అలవెన్సు"ను మంజూరు చేయాలనీ, ఉపాధ్యాయుల సంఖ్యతో నిమిత్తం లేకుండా అందరు ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేకఅలవెన్సుయివ్వాలనీ సమితి బ్లాకులలో పాఠశాలల ఇన్‌స్పెక్షన్, సాంకేతిక విషయాలు, విద్యాశాఖకు ప్రాతినిధ్యము వహించే ఎడ్యుకేషన్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ పర్యవేక్షణలో ఉండటం శ్రేయస్కరమనీ, సమితులు, పరిషత్తులుఏర్పాటు దృష్ట్యా ఉపాధ్యాయులను తమ స్వస్థానములకు సంబంధించిన సమితి బ్లాకులకు ట్రాన్స్ఫర్ చేయవలెనని రాష్ట్రప్రభుత్వోపాధ్యాయ సంఘం నివేదించిన కనీసపు కోర్కెలను ప్రభుత్వం తక్షణం ఆమోదించాలని కోరారు.

విజయవాడలో మంచి నీటి ఎద్దడి!

విజయవాడ, నవంబర్ 30

మళ్ళీ విజయవాడకు మంచి నీటి ఎద్దడి వచ్చింది. కృష్ణానదీ తీరాన ఉన్నా ఈ పట్టణానికి త్రాగే నీటి కరువు తప్పడం లేదు. రెండు సంవత్సరాల క్రితం కూడా యిట్లే యీ పట్టణానికి మంచి నీటి ఎద్దడి ఏర్పడగా, నీటిని పంపు చేసే గాలి ఒత్తిడిని పెంచి, కుళాయి నీటి నల్లయిత్తాళ్ళకింగా కొద్దిగా పెంచిగడ్డు పరిస్థితిని నెదుర్కొగల్గారు. అదే విధంగా నీటినిఓరుగా పంపు చేసేందుకు గాలి ఒత్తిడిని పెంచే విషయమై ఇంజనీరింగ్ సిబ్బందితో కమీషనర్ అజిత్ సింగ్ అనవరత సంభాషణలు జరుపుతున్నారు. కుళాయి నీటి వినియోగానికి సంబంధించిన వివరాలన్నీ సేకరించారు. ఇప్పటి అంచనాల ప్రకారం, కుళాయిల శక్తికి మించి ప్రజలకు నీటి అవసరం ఏర్పడిందనీ, అందువల్లనే నీటి ఎద్దడి ప్రారంభమైందనీ తెలుస్తోంది.

రైల్వే లైనుపై ప్రేలుడు

ట్రైయిన్ ఇంజనుకు స్వల్ప ప్రమాదం

అంబాలా, నవంబర్ 30

అమృత్‌సర్-పఠాన్‌కోట సెక్షన్‌లో యీ సంవత్సరంలో రెండవసారి రైల్వే లైనుపై ప్రేలుడు ప్రమాదం గత రాత్రి జరిగింది

అమృత్‌సర్ నుంచి జాటలా మీదుగా పఠాన్‌కోట వెళ్ళే సంబరుతి ప్యాసింజర్ రైలు గతరాత్రి సాన్నా స్టేషన్ విడచి, చక్కోలారీస్టేషన్ వెళ్తూండగా, మార్గ మధ్యంగా సరిగా రాత్రి 9-35 లకు యీ ప్రేలుడు ప్రమాదం సంభవించినది.

గవర్నమెంటు రైల్వేపోలీసు కేంద్ర కార్యాలయానికి అర్ధరాత్రికి అందిన సమాచారం ప్రకారం రైల్వేలైను ప్రేలిపోయిందనీ, రైలు యింజను మాత్రం స్వల్పంగా దెబ్బతిన్నదనీ ప్రయాణీకులకు ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం సంభవించలేదనీ తెలుస్తోంది.

ప్రేలుడువల్ల రైల్వేలైను చెడిపోయిన కారణాన బొంబాయి నుంచి పఠాన్‌కోట వెళ్లవలసిన నెం. 57 ఎక్స్‌ప్రెస్ రైలు గురుదాస్‌పూర్ స్టేషన్లో ఆపి ఉంచబడింది.

ఈ సంవత్సరం ఆరంభంలో జనవరి 16 వ తేదీన అమృత్‌సర్-పఠాన్‌కోట సెక్షన్‌లో సాన్నా-భరోలీస్టేషన్ల మధ్య ఒక ప్రేలుడు ప్రమాదం సంభవించింది.

చైనాకు భారత ప్రతినిధివర్గం

ప్రస్తుతానికి ప్రయాణం వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 30

చైనాలో వరి సాగు పద్ధతులను పరిశీలించడానికి ఒక ప్రతినిధి వర్గాన్ని పంపాలన్న యోచన ప్రస్తుతానికి విరమించ బడిందని ఆహార శాఖ ఉపమంత్రి శ్రీ యమ్. వి. కృష్ణప్ప నేడు లోక్ సభలో శ్రీ భక్తదర్శన్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

మంత్రి-కార్యదర్శి ఉద్యోగ సంబంధాలు

నియమాలు రూపొందించే విషయం ఆలోచనలో ఉన్నదట

న్యూఢిల్లీ, నవంబర్ 30

మంత్రి, ప్రభుత్వ కార్యదర్శుల మధ్య ఉండవలసిన ఉద్యోగ ధర్మ సంబంధాల విషయంగా నియమావళి రూపొందించే విషయము, లేదా అవసరమైన ఆదేశాలు యిచ్చేవిషయము ఇంకా ప్రభుత్వ ఆలోచనలో ఉన్నట్లు రాజ్యసభలో హోంశాఖ మంత్రి శ్రీ బి. యన్. దాతార్ నేడు వెల్లడించారు.

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ వాటాల చర్చ సందర్భంగా ఈ విషయం మొట్ట మొదటి సారిగా హోం మంత్రి శ్రీ గోవింద్ వల్లభపంత్ రాజ్య సభలో ప్రకటించారు. అప్పటి నుంచి ఈ విషయం ప్రభుత్వ ఆలోచనలో ఉన్నట్లు శ్రీ దాతార్ వివరించారు. గోప్యం ఉండే మంత్రి-కార్యదర్శి సంబంధాలు ఇప్పటి వరకు సాంప్రదాయ ప్రధానంగా నడిచి పోతూన్నవి.

కేంద్ర ఉద్యోగుల వేతనాలు

(1వ పేజీ తరువాయి)

నది. ప్రస్తుత ఉత్తర్వుల ప్రకారం వైజ్ఞానిక, సాంకేతిక సిబ్బందికి ఉదారంగా పొడిగింపు ఇవ్వబడుతుంది. ఇతరుల విషయంలో ప్రజాక్షేమాన్ని బట్టి అసాధారణులైన కొందరికి మాత్రమే పొడిగింపు ఇవ్వబడుతుంది కాని ఇచ్చి తీరాలనే నిబంధ నేమీలేదు.

సెలవులను తగ్గించి, పని రోజులను హెచ్చించాలన్న నిర్ణయం వల్ల పరిపాలనా సిబ్బందికి మాత్రమే అసౌకర్యం కల్గుతుంది ఎందుకంటే ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న పారిశ్రామిక సంస్థల ఉద్యోగులకు ఇంతకు పూర్వం కూడా అన్ని సెలవులు లభించేవి కాదు. సెలవుల సంఖ్యను సంవత్సరానికి 28 రోజుల నుంచి 18 రోజులకు తగ్గించటం జరిగింది అలాగే క్యాజువల్ లీవును 15 రోజుల నుంచి 12 రోజులకు తగ్గించటం జరిగింది నెలకొక్క శనివారం తప్ప మిగతా మూడు శనివారాలు పూర్తి పని రోజులుగా చేయబడినవి.

పదవీ విరమణ సమయంలో లభించే కొన్ని సౌకర్యాలను గురించి కమిషన్ చేసిన సిఫార్సులను కూడా ప్రభుత్వం అంగీకరించినది. కాని అన్ని సర్వీసుల పదవుల వేతన స్కేళ్లు, ఉద్యోగ నిబంధనల గురించి కమిషన్ చేసిన సిఫార్సులను సమగ్రంగా పరిశీలించి "తగు మార్పులతో" అంగీకరించటం జరుగుతుంది

ప్రస్తుతమున్న ఆర్థిక వనరులపై ఈ అదనపు వ్యయం వల్ల తీవ్ర భారం పడగలదని తెల్పుతూ, ఆ ప్రకటన ఉద్యోగుల వేతనాలు హెచ్చించిన కారణం చేత అట్టి పరిస్థితులు ఉద్భవించే ప్రమాదం ఉన్నది గనక అలాటి పరిస్థితుల నివారణకు తగు చర్యలు గైకొనటం జరుగుతుందని తెలిసినది.

Edited by K. S. Subrahmanyam, published by Smt. Sita Yadhvir, and printed at the Janatha Trust Press, Gandhi Bhavan, Mukaramjahi Road, Hyderabad,

కరీంనగర్ జిల్లా పరిషత్తు ఎన్నికలు

కొందరు కాంగ్రెస్ వాదులు పార్టీకి వ్యతిరేకంగా ఓటు చేసినట్టు పి.సి.సి.కి ఫిర్యాదు

("ఆంధ్రజనత" ప్రత్యేక విలేఖరి)

కరీంనగర్, నవంబర్ 30

కరీంనగర్ జిల్లా పరిషత్తుకు కో-ఆప్టు చేసుకొన వలసిన అభ్యర్థుల ఎన్నిక విషయంలో 8 లేక 9 మంది కాంగ్రెస్ సభ్యులు కాంగ్రెస్ అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా ఓటు చేసినట్టు, తిరుగుబాటు వర్గం ద్రోహం చేసినప్పటికీ అదృష్ట వశాత్తు పార్టీ అధికార అభ్యర్థులే ఎన్నికలో గెలుపొందినట్టు ఓటింగ్ వివరాల పరిశీలన వల్ల స్పష్టమౌతున్నది.

40 మంది సభ్యులు గల జిల్లా పరిషత్తులో 26 మంది కాంగ్రెస్ సభ్యులు ఉన్నారు. వీరే గాక మరో నలుగురు సోషలిస్టు సభ్యులు కాంగ్రెస్‌లో జేరటానికి నిశ్చయించుకున్నారు. సోషలిస్టు సభ్యుల సమర్థన కారణంగా కాంగ్రెస్ పార్టీకి 30 మంది సభ్యుల అండ ఉన్నది. అయితే పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థులలో మహిళలకు 22 ఓట్లు, హరిజన అభ్యర్థులకు 20 ఓట్లు వచ్చాయి.

అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు ఓటింగ్ జరిగిన సమయంలో పార్టీలో చీలికలు కల్పించటానికి ప్రయత్నాలు జరిగినట్టు తెలుస్తున్నది.

పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని అరికట్టడానికి గాను దృఢ చర్యలు అవసరమని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జె. రమాపతిరావు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునికి విజ్ఞప్తి చేసినట్టు తెలుస్తున్నది.

ఎన్నిక విషయంలో కొందరు కాంగ్రెస్ వాదులు ద్రోహం చేసిన చర్యపై విచారణ జరపాలని కూడా రమాపతిరావు పి.సి.సి.అధ్యక్షునికి విజ్ఞప్తిచేశారు.

దౌత్య కార్యాలయ సంఘటన

(1 వ పేజీ తరువాయి)

అసాధారణమైనదనీ ఆయన అన్నారు.

"నవంబర్ 27 వ తేదీన ఢిల్లీలోని అమెరికా రాయబారి విదేశాంగ శాఖ కార్యదర్శిని దర్శించారు. బొంబాయిలోని చైనా ఎగుమతి, దిగుమతి సంస్థలో పనిచేస్తూ, చైనా దౌత్య ప్రతినిధి వర్గంతో సంబంధం ఉన్న ఒక వ్యక్తి అమెరికాలో ఆశ్రయాన్ని కోరారనీ, ఈ విషయంలో వాషింగ్టన్‌లోని స్టేటు శాఖ ఉత్తర్వులకు తాము నిరీక్షిస్తున్నామనీ తెలియచేశారు. ప్రభుత్వం ఆయన తెలియ చేసిన సమాచారాన్ని గమనించిందనీ, తన అభిప్రాయాలను తరువాత తెలియజేయ గలదని ఆయనకు తెలియజేయబడింది" అన్నారు శ్రీ నెహ్రూ.

"నవంబర్ 28వ తేదీన అమెరికా రాయబార కార్యాలయం విదేశాంగ శాఖకు ఒక ఫిర్యాదు చేస్తూ అమెరికా దేశస్థుడు ఒకరు ఎత్తుకొనిపోబడి చైనా దౌత్య కార్యాలయంలో నిర్బంధింపబడ్డారని తెలియచేసింది. అంత క్రితం రోజున ఢిల్లీలోని చైనా ప్రతినిధి విదేశాంగ శాఖ కార్యాలయంలో ప్రాచ్య వ్యవహారాల డైరెక్టర్‌ను దర్శించి చైనా దౌత్య కార్యాలయం ముందర జరిగిన ప్రదర్శనలను గురించి తెలియజేశారు. బొంబాయిలోని చైనా దౌత్య ప్రతినిధివర్గ సభ్యుణ్ణి అమెరికా దేశస్థుడు ఎత్తుకొని పోయినట్లు కూడా ఆయన తెలియ చేశారు" అని శ్రీ నెహ్రూ వివరించారు.

"ఆశ్రయం కోరిన చైనా జాతీయునితో కలిసి అమెరికా వ్యక్తి ప్రయాణం చేస్తున్న టాక్సీ చైనా దౌత్య ప్రతినిధి కార్యాలయం ముందు ఆగగానే, అమెరికా వ్యక్తిని లోపలికి ఈడ్చుకొని పోయి నిర్బంధించినట్లు అమెరికా రాయబారి చెప్పిన దానివల్ల తెలుస్తున్నది."

"నేటి ఉదయం చైనా రాయబారి విదేశాంగ కార్యాలయానికి వచ్చి చైనా జాతీయుడు నవంబర్ 28వ తేదీన అమెరికా దౌత్య ప్రతినిధి వర్గ సభ్యుడు ఎత్తుకొని పోయి, 27 వ తేదీ ఉదయం వరకు నిర్బంధంలో ఉంచినట్లు ఫిర్యాదు చేశారు. ఛాన్ తన దౌత్య కార్యాలయంలోకి తప్పించుకు పోవడానికి ప్రయత్నిస్తుండగా అక్రమంగా జాతీయుడు కత్తితో అతనిని తరుముకుని వచ్చారట" చైనా రాయబారి వివరించారు. చైనా దౌత్య ప్రతినిధి అమెరికన్ వ్యక్తిని అపుచేసి చాన్‌ను రక్షించాడనీ తరువాత ఈ విషయం బొంబాయి పోలీసులకు ఫోనులో తెలియ జేశాడనీ చైనా రాయబారి ఫిర్యాదు చేశారు" అని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇదంతా అవాస్తవికంగా, ఏదో అల్లరిలా ఉన్నదనీ, ఇటువంటి సంఘటన జరగడం చాలా అసాధారణమనీ శ్రీ నెహ్రూ అన్నారు.

4-12-59 న మ॥ 3-30 కు గొప్ప విడుదల!

పి. ఎన్. లారోయా సమర్పించు

జాగీర్

మీనాకుమారి, ప్రేమ్‌నాథ్, ఉల్హాస్, కుల్దీప్ కార్, మెహమూద్, మీనూముంతాజ్

సంగీతం: మదన్ మోహన్ దర్శకత్వం: జగమోహన్ మాత్తు

అశోక్ హైదరాబాద్ | మనోహర్ సికిందరాబాద్ | హబీబ్ నాందేడ్ | న్యూమదన్ గుల్బర్గా

(Trupix) —శ్రీరామ్ పిక్చర్స్ రిలీజ్—

వెండి తెరపై ఇంతవరకు సమర్పించ బడని సరిక్రొత్త కథా వసువు గల చిత్ర రాజం

విఠల్ ప్రొడక్షన్స్‌వారి

పెళ్లి మీద పెళ్లి

నటీనటులు: కృష్ణకుమారి, రమణమూర్తి, చలం, మైనాకుమారి, మిక్కిలినేని, ఎ. వి. సుబ్బారావు, పెరుమాళ్లు, రమాదేవి

దర్శకుడు: బి. విఠలాచార్య

--: తర్వాత చిత్రం :--

సాగర్ హైదరాబాద్ | రాజేశ్వర్ సికిందరాబాద్ | మార్కండేయ వరంగల్

[Trupix] — ఈస్ట్ ఇండియా రిలీజ్ —

మీ పొదుపు ధనం ఇంతై, ఇంతింత అవుతుంది

గడువు డిపాజిటు పొదుపు పథకం

వివరాలు ఏ పోస్టాఫీసులోనైనా లభిస్తాయి

జంట నగరాలలో



ప్రభాత్ - హైద్రాబాద్ | అలంకార్ - సికింద్రాబాద్

ప్రతి ప్రదర్శన ప్రేక్షకులతో క్రిక్కిరిసి పోతున్నది.

జెమినీ సర్కస్

(ప్రాచ్య దేశాలలో ఖ్యాతి గాంచినది)

పూర్తిగా కొత్తవైన అద్భుత చర్యలు ప్రదర్శింప బడుతున్నవి.

గోషామహల్ స్టేడియం హైదరాబాద్

నేడు 2 ఆటలు: 6-00, 9-00

శని, ఆదివారాలలో మధ్యాహ్నం 3-30 గంటలకు మ్యాటినీ ప్రదర్శన

రు. 4-80, రు. 3-37, రు. 2-25 తరగతులకు ఎడ్వాన్స్ బుకింగ్ సర్కస్ ఆవరణలో పగలు 10–12 గంటల మధ్య, 4-6 గంటల మధ్య చేసుకొనవచ్చును.

గ్యాలరీ తరగతిలో పర్దాస్త్రీలకు ప్రత్యేక ఏర్పాట్లు గలవు.